జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php

చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
6-2-29/3/12, 3వ అంతస్తు,
దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004
వివరాలకు సంప్రదించండి : 8886022523

సంపుటి 4 సంచిక 262 | హైదరాబాద్, జులై 12 సోమవారం 2021 | 8 పేజీలు | వెల : 5.00

# హుజురాబాద్ బరిలో ఈటెల జమున..?

◆ఉప ఎన్నికల్లో వ్యూహం మార్చిన బిజెపి...?
◆హుజురాబాద్ ఎన్నిక ను ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న కేసీఆర్, బీజేపీ శ్రేణులు
◆ఓడినా గెలిచినా పొలిటికల్ మైలేజ్ పెంచుకోవాలని చూస్తున్న బిజెపి



**హుజురాబాద్ ఉప ఎన్నిక రాష్ట్రంలో రాజకీయ వేడి రగిలిస్తుంది. ఈ ఎన్నికను కేసీఆర్ వర్సెస్ ఈటెల రాజెందర్ గా అక్కడి ప్రజలు చూస్తున్నారు. ఈటల రాజేందర్ అక్కడ గెలిచినా బీజేపీ కి అంతగా పొలిటికల్ మైలేజ్ వచ్చే అవకాశం లేదు. ఈ నేపథ్యంలో భారతీయ జనతా పార్టీ హుజురాబాద్ ఎన్నికల వ్యూహాన్ని మార్చిందనే ఆసక్తికరమైన చర్చ జరుగుతోంది. ఈటెల రాజేందర్ కు బదులుగా ఆయన సతీమణి ని ఉప పోరులో దింపాలని భావిస్తున్నట్లు సమాచారం.**

(వెంకటస్వామి కామెర)

మంచిర్యాల బ్యూరో జూలై 10 , ప్రజాపాలన : హుజురాబాద్ ఉప ఎన్నిక రాజకీయాల్లో కాక పుట్టిస్తుంది. గెలుపే లక్ష్యంగా ముఖ్యమంత్రి కేసీఆర్ తన భలాన్ని ,బలగాలను మోహరించి తనదైన శేలిలో వ్యూహరచన చేస్తుంటే ఈ ఉప ఎన్నిక లో గెలిచిన ఓడినా ఎలాంటి రాజకీయ నష్టం జరగకూడదని బిజెపి కేంద్ర నాయకత్వం భావించినట్లు సమాచారం. దీంతో సమయానుకూలంగా రాష్ట్ర బీజేపీ పావులు కదుపుతోంది అధికార టీఆర్ఎస్ పార్టీకి దిమ్మతిరిగేలా షాక్ ఇచ్చేందుకు బిజెపి రాష్ట్ర నాయకత్వం వ్యూహం మార్చిన టు తెలుస్తోంది. ఈ ఉప ఎన్నికల్లో ఈటల రాజేందర్ కాకుండా ఆయన సతీమణి జెమున ను రంగంలోకి దింపాలని భావిస్తున్నట్లు చర్చలు జరుగుతున్నాయి. ఈటేల జెమున గెలుపుతో కెసిఆర్ పై ప్రజల్లో ఉన్న అసంతృప్తిని అస్త్రంగా చేసుకుని కేసీఆర్ పై ఎవరిని నిలబెట్టిన గెలుస్తారనే సంకేతాలను ఇవ్వాలని బిజెపి చూస్తున్నట్లు తెలుస్తుంది. ఈ విదంగా రాష్ట్రంలో బీజేపీ మరింత బలం పుంజుకుని రాష్ట్ర రాజకీయాలకు చక్రం తిప్పాలని భారతీయ జనతా పార్టీ భావిస్తున్నట్లు ఆ పార్టీలో చర్చ జరుగుతోంది.

**గెలిచినా, ఓడినా పార్టీకి బలం పెరగాలి..?**

నిజానికి కరీంనగర్ ఉమ్మడి జిల్లాలో బిజెపి కొంత పట్టు సాధించినప్పటికీ హుజరాబాద్ నియోజకవర్గంలో ఆ పార్టీ బలం తక్కువ అని చెప్పుకోవచ్చు. తెలంగాణ లో అదికారంలో కి రావాలని బావిస్తున్న బిజెపి అచీతూచి అడుగులు వేస్తూ హుజురాబాద్ ఉప ఎన్నిక ను ప్రతిష్టాత్మకంగా తీసుకుంటుంది. ఐతే ముఖ్యమంత్రి కేసీఆర్ కొనితెచ్చుకున్న ఈ ఉప ఎన్నిక ను కెసిఆర్ వర్సెస్ ఈటెల రాజేందర్ గా అక్కడి ప్రజలు చూస్తున్నారు. ఈ ఉప ఎన్నికల్లో ఈటల రాజేందర్ గెలిస్తే ఆ క్రెడిట్ ఈటల కు మాత్రమే దక్కుతుంది. **(మిగతా 2లో..)**

# మోదీ కేబినెట్‌లో 90 శాతం మంది కోటీశ్వరులే..



న్యూఢిల్లీ,జులై 11, ప్రజాపాలన ప్రతినిధి: ఈ మధ్య కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం కేబినెట్ విస్తరణ చేపట్టిన విషయం తెలుసు కదా. దీంతో కేబినెట్‌లో మొత్తం మంత్రుల సంఖ్య 78కి చేరింది. అయితే వీళ్లలో 90 శాతం మంది కోటీశ్వరులే కాగా.. 42 శాతం మందిపై క్రిమినల్ కేసులు ఉన్నట్లు అసోసియేషన్ ఫర్ డెమొక్రటిక్ రీఫార్మ్స్ (ఏడీఆర్) నివేదిక వెల్లడించింది. అందులోనూ నలుగురిపై హత్యాయత్నం కేసులు ఉన్నట్లు తెలిపింది. బుధవారం జరిగిన ప్రమాణ స్వీకారోత్సవంలో మొత్తం 43 మంది మంత్రులుగా ప్రమాణం చేయగా.. అందులో 15 మందికి కేబినెట్ హోదా, మరో 28 మందికి సహాయ మంత్రులుగా అవకాశం కల్పించారు.

**24 మందిపై తీవ్రమైన కేసులు**

కొత్త మంత్రివర్గాన్ని ఏడీఆర్ విశ్లేషించింది. వీళ్ల ఎన్నికల అఫిడవిట్లను ఆధారంగా చూపుతూ.. 33 మంది మంత్రులపై క్రిమినల్ కేసులున్నట్లు వెల్లడించింది. వీళ్లలో 24 మందిపై హత్య, హత్యాయత్నం, దోపిడీ వంటి తీవ్రమైన క్రిమినల్ కేసులు ఉన్నాయని తెలిపింది. రాజకీయ నాయకుల అఫిడవిట్లను పరిశీలిస్తూ.. ఎన్నికలకుముందు ఏడీఆర్ ఇలా రిపోర్టులను రూపొందిస్తుంది.

**90 శాతం కోటీశ్వరులే**

ఇక కొత్త కేబినెట్‌లో 70 మంది మంత్రులు కోటీశ్వరులే అని కూడా ఏడీఆర్ రిపోర్ట్ స్పష్టం చేసింది. అంటే వీళ్ల కనీస సంపద రూ.కోటిపైనే ఉన్నట్లు అఫిడవిట్లలో చూపించారు. నలుగురు మంత్రుల ఆస్తులు రూ.50 కోట్ల కంటే ఎక్కువ ఉన్నట్లు కూడా ఏడీఆర్ తెలిపింది. వీళ్లలో జ్యోతిరాదిత్య సింధియా (రూ.379 కోట్లు) తొలిస్థానంలో ఉండగా.. పియూష్ గోయల్ (రూ.95 కోట్లు), నారాయణ్ రాణె (రూ.87 కోట్లు), రాజీవ్ చంద్రశేఖర్ (రూ.64 కోట్లు) తర్వాతి స్థానాల్లో ఉన్నారు. ప్రతి మంత్రి సగటు సందప రూ.16.24 కోట్లుగా ఉన్నట్లు ఏడీఆర్ స్పష్టం చేసింది. ఇక కొత్త మంత్రివర్గంలో అతి తక్కువ ఆస్తులున్నట్లు చూపించిన వాళ్లలో త్రిపురకు చెందిన ప్రతిమా భౌమిక్ (రూ.6 లక్షలు), పశ్చిమ బెంగాల్ నుంచి జాన్ బార్లా (రూ.14 లక్షలు), రాజస్థాన్ నుంచి కైలాష్ చౌదరి (రూ.24 లక్షలు), ఒడిశా నుంచి బిశ్వేశ్వర్ తుడు (రూ.27 లక్షలు), మహారాష్ట్ర నుంచి వి. మురళీధరన్ (రూ.27లక్షలు) ఉన్నారు.

# పద్మ అవార్డులకు.. అర్హులెవరో సూచించండి..!

## దేశ ప్రజలకు ప్రధాని విజ్ఞప్తి

ఢిల్లీ, జులై 11, ప్రజాపాలన ప్రతినిధి: పద్మ అవార్డులకు అర్హులైన వారి పేర్లను ప్రభుత్వానికి సూచించాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీ దేశ ప్రజలను కోరారు. సాధారణంగా పద్మ అవార్డుల కోసం రాష్ట్రాల ప్రభుత్వాలు వివిధ రంగాల్లో విశేష సేవ, కృషి చేసిన వారి పేర్లను కేంద్రానికి పంపుతుంటాయి. అయితే ఈ సారి ప్రధాని నరేంద్ర మోదీ ఓ కొత్త సంప్రదాయానికి తెరతీశారు. 'మంచి పనులు చేసిన వారి పేర్లను మీరే చెప్పండి అంటూ ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆదివారం ఆయన ఓ ట్వీట్ చేశారు.క్షేత్ర స్థాయిలో అసాధారణ



కృషిచేసే అనేక మంది ప్రతిభావంతులు భారత్‌లో ఉన్నారు. అయితే వారి గురించి అందరికీ అంతగా తెలియదు. అటువంటి ఆదర్శవంతమైన వ్యక్తుల గురించి మీకు తెలుసా? అయితే వారి పేర్లను మీరు పద్మ పురస్కారాల కోసం నామినేట్ చేయవచ్చు. మీ నామినేషన్‌లను సెప్టెంబర్ 15 లోపు ఎప్పుడైనా పంపవచ్చు అని ప్రధాని ట్విట్టర్లో పేర్కొన్నారు. పీపుల్స్ పద్మ అంటూ హాష్ ట్యాగ్ తో పేర్లను నామినేట్ చేయాల్సిన వెబ్ సైట్ ను ఆయన పోస్ట్ చేశారు. ఎవరికైనా ఎవరైనా తెలిసుంటే padmaawards.gov.in లో నామినేట్ చేయవచ్చు.భారత్ లో అత్యున్నత పౌర పురస్కారాల్లో పద్మశ్రీ అవార్డులు ఒకటి. పద్' పురస్కారాలను కేంద్రం 1954లో ఏర్పాటు చేసింది. అప్పటి నుంచి ప్రతి ఏడాది రిపబ్లిక్ డే సందర్భంగా ఆ అవార్డులను ప్రకటిస్తుంది. సమాజనికి విశిష్ట సేవలందించిన వారికి ఈ పురస్కారాలను (పద్మ విభూషణ్, పద్మభూషణ్,పద్మశ్రీ,) ప్రదానం చేస్తారు

# నేడు టీఆర్ఎస్ లోకి ఎల్ రమణ



హైదరాబాద్, జులై 11, ప్రజాపాలన ప్రతినిధి:టీటీడీపీకి ఇటీవల రాజీనామా చేసిన ఎల్. రమణ సోమవారం టీఆర్ఎస్ పార్టీ సభ్యత్వం తీసుకోనున్నారు. తెలంగాణ భవన్ లో టీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రమణకు పార్టీ ప్రాథమిక సభ్యత్వం ఇవ్వనున్నారు.టీటీడీపీకి ఇటీవల రాజీనామా చేసిన ఎల్. రమణ సోమవారం టీఆర్ఎస్ పార్టీ సభ్యత్వం తీసుకోనున్నారు. తెలంగాణ భవన్ లో టీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రమణకు పార్టీ ప్రాథమిక సభ్యత్వం ఇవ్వనున్నారు. ఈ నెల 16 న కేసీఆర్ సమక్షంలో ఎల్. రమణ టీఆర్ఎస్ లో చేరుతారు.ఇక సోమవారం అధికారికంగా టీఆర్ఎస్ లో చేరనున్నారు. మూడు రోజుల క్రితం ఆయన ప్రగతి భవన్ లో సీఎం కేసీఆర్ ను కలిశారు. గంటకు పైగా సీఎం కేసీఆర్, రమణ చర్చించుకున్నారు. రమణ రాజకీయ భవిష్యత్తుపై సీఎం కేసీఆర్ స్పష్టమైన హామీ ఇచ్చినట్లు తెలుస్తుంది. అయితే రెండు మూడు నెలల్లో తెలంగాణలో ఆరు ఎమ్మెల్సీ స్థానాలు ఖాళీ ఏర్పడనుంది. ఇందులో ఒకటి ఎల్. రమణకు ఇస్తానని సీఎం హామీ ఇచ్చినట్లుగా సమాచారం. సీఎం కేసీఆర్ హామీతో ఆయన టీటీడీపీ అధ్యక్ష పదవికి రాజీనామా చేశారు. ఇక సోమవారం టీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రమణకు ప్రాథమిక సభ్యత్వం అందిస్తారు. 16న తెలంగాణ భవన్ లో తన అనుచరులు అభిమానులతోపాటు పలువురు టీటీడీపీ నేతలతో కలిసి కేసీఆర్ సమక్షంలో టీఆర్ఎస్ పార్టీలో చేరనున్నారు.

# మెదక్‌లో పోక్సో కోర్టు ప్రారంభం



మెదక్,జులై 11, ప్రజాపాలన ప్రతినిధి: ప్రత్యేక కోర్టు అయిన పోక్సో కోర్టు(ప్రొటెక్షన్ ఆఫ్ చిల్డ్రన్ ఫ్రమ్ సెక్సువల్ అఫెన్సెస్ యాక్ట్) మెదక్‌లో ప్రారంభమైంది. తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ టి. అమరాంత్ గౌడ్ ఆదివారం మేదక్ కోర్టు కాంప్లెక్స్ ప్రాంగణంలోఈ పోక్సో కోర్టును ప్రారంభించారు. జస్టిస్ గౌడ్, మెదక్ జిల్లా అడ్మినిస్ట్రేటివ్ జడ్జికి జిల్లా ప్రిన్సిపల్ జడ్జి జస్టిస్ బి.పాపి రెడ్డి, కలెక్టర్ ఎస్ హరీష్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్.చంద్రారెడ్డి ఘన స్వాగతం పలికారు. పోక్సో కోర్టు మొదటి న్యాయమూర్తిగా జస్టిస్ మైత్రి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా హైకోర్టు న్యాయమూర్తి కోర్టు ప్రాంగణంలో ఒక మొక్కను నాటారు. ఎస్పీ చందన దీప్తి, సీనియర్ సివిల్ జడ్జి సుహాసిని, జూనియర్ సివిల్ జడ్జి లావణ్య తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

"మీరు గౌరవప్రదమైన జీవితాన్ని గడపాలని విశ్వసిస్తే,
మీరు స్వయం సహాయాన్ని నమ్ముతారు, ఇది ఉత్తమ సహాయం"
—డా. బి.ఆర్ అంబేడ్కర్



BUSSINESS v/s SOCIAL ENGINEERING
20 సంవత్సరాల స్నేహ గ్రూప్ ప్రయాణం
వ్యాపారమా...? లేక సోషల్ ఇంజనీరింగా...?
మీరే చెప్పండి
BUSSINESS
వ్యాపారం ద్వారా వచ్చే లాభాన్ని పార్ట్నర్స్ గాని డైరెక్టర్ గాని పంచుకోవడాటాన్ని వ్యాపారం (Bussiness) అంటారు
SOCIAL ENGINEERING
సంస్థ నిర్వహించే కార్యకలాపాల ద్వార వచ్చే లాభం మొత్తాన్ని సొసైటీ మార్పు కోసం,పేదల అభివృద్ధి కొరకు,విద్య కొరకు,ఆరోగ్యం కొరకు వాడటాన్ని సోషల్ ఇంజనీరింగ్ అంటారు.
స్నేహ చిట్స్ లో కంపెనీకి వచ్చే లాభాల్ని చారిటీకి వాడుతూ మెంబర్స్‌కు వచ్చే లాభాలను మెంబర్స్‌కు ఇవ్వటం జరుగుతోంది
అంబేద్కర్ టీవీ నిర్మాణం కొరకు స్నేహ మ్యాక్స్ లో డిపాజిట్ చేసిన వారందరికీ వారికి ఇవ్వాల్సిన ఇంట్రెస్ట్ (Interest)ని ఇచ్చి ఆ డిపాజిట్ ని మెంబర్స్‌కి అప్పులు ఇచ్చి,రికవర్ చేసిన తర్వాత వచ్చే లాభాల మొత్తాన్ని అంబేద్కర్ టీవీ ఛానల్‌ను నడపటానికి వినియోగిస్తున్నాం
అంబేద్కర్ టీవీ ఛానల్
సామాజిక దృక్పథంతో బహుజన సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి, తద్వారా పరిష్కారమార్గంలోకి తీసుకెళ్లడానికి ప్రయత్నం చేస్తుంది
మహిళలు సాధించిన పురోగతి స్థాయి ద్వారా నేను సమాజ పురోగతిని కొలుస్తాను.
—డా. బి.ఆర్ అంబేడ్కర్
జై పూలే జై భీమ్ జై బహుజన జై భారత్

# హుజురాబాద్ బరిలో ఈటెల జమున..?

అదేవిధంగా ఆయనకు రాష్ట్ర రాజకీయాల్లో బలం పెరుగుతుంది. కానీ బిజెపికి అనుకున్నంత స్థాయిలో ఫలితం ఉండకపోవచ్చు. ఒకవేళ ఈటెల రాజేందర్ ఓడిపోతే బిజెపికి భారీగా దెబ్బ అనే చెప్పుకోవచ్చు. ఆయన బిజెపిలో చేరడం వల్లనే ఓడారనే అపకీర్తి మూటగట్టుకునే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో హుజురాబాద్ ఉప ఎన్నికల్లో గెలిచిన ఓడినా తన పొలిటికల్ మైలేజీ కీ ఏలాంటి డోకా రాకుండా బిజెపి వ్యూహాన్ని మార్చుకున్నట్లు రాజకీయ వర్గాల్లో విశ్లేషణ జరుగుతోంది.

**రంగంలోకి ఈటల జమున**

నిజానికి ఈటెల రాజేందర్ రాజీనామా చేసి బిజెపి లో చేరబోతున్న సందర్భంలో అనేక రూమర్లు చక్కర్లు కొట్టాయి. ఈటెల కు బీజేపీ బంపర్ ఆఫర్ ఇచ్చిందని, ఆయన కు రాజ్యసభ సీటు కేటాయించి,అయన సతీమణి జేమున కు ఎమ్మెల్యే టికెట్ ఇస్తారనే పుకార్లు షికార్లు చేశాయి. తాజాగా హుజురాబాద్ లో బిజెపి వ్యూహం మార్చిందని, ఈటెల రాజెందర్ కాకుండా ఆయన సతీమణి జమున ను హుజురాబాద్ ఎన్నికల బరిలో దిగుతున్నట్లు చర్చ జరగడం రాష్ట్ర రాజకీయాల్లో ఆసక్తి రేపుతోంది. ఇదీలా ఉంటే ఉప ఎన్నికలో బీజేపీ గెలిచినా ఈటెల గెలుపు గానే చూస్తారు. బీజేపీకి పెద్దగా ప్రయోజనం కూడా ఉండదు. తెలంగాణలో కేసీఆర్ తర్వాత ఈటల రాజేందర్ ను రెండో అతిపెద్ద నాయకులుగా చూస్తున్నారు. ఈ నేపథ్యంలో బిజెపిలో కీలక నేతగా ఈటెల రాజేదర్ ఎదిగే క్రమంలో ఆయన గెలుపు ఆయనకే కాదు బిజేపీ కి ఎంతో ప్రతిష్టాత్మకం. దీని ద్వారా లబ్ధి పొందాలని చూస్తున్నా భారతీయ జనతా పార్టీకి ఈటేల ఓడిపోతే పార్టీ కి పెద్ద దెబ్బగా బావించాల్సి వస్తుంది. సొంత నియోజకవర్గంలో గెలువని వ్యక్తి రాష్ట్రంలో ఏం చేస్తారనే విమర్శలు ప్రతిపక్షాలకు అస్త్రం గా మారే అవకాశం ఉంటుంది. అందుకే అన్ని ఆలోచించి భారతీయ జనతా పార్టీ వ్యూహం మార్చుకుందనీ రాజకీయ విశ్లేషకులు బావిస్తున్నారు. ఈటేల జెమున ను గెలిపించుకుని టిఆర్ ఎస్ పై ఎవరిని పెట్టినా గెలుస్తారనే సంకేతాలు ఇస్తూ రాష్ట్రంలో బలపడాలని బిజేపి పావులు కదుపుతున్నట్లు తెలుస్తుంది.

## ఘనంగా బండి సంజయ్ జన్మదిన వేడుకలు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, జూలూరుపాడు, జూలై 11 ,ప్రజా పాలన ,ప్రతినిధి : జూలూరుపాడు లో బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ కుమార్ జన్మదిన సందర్భంగా బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి చిలుకూరి రమేష్ కేక్ కట్ చేసి, అనంతరం మొక్కలు నాటారు , ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ లో 2024 అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణలో అధికారంలోకి బిజెపి రావడానికి బిజెపి కార్యకర్తలు అందరు కూడా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు ప్రతి ఇంటికి చేరే విధంగా కృషి చేస్తూ ,టిఆర్ఎస్ ప్రభుత్వం యొక్క వైఫల్యాలను ప్రజల్లో ఎండగట్టాలి, బండి సంజయ్ ఒక సామాన్య కార్యకర్త ఎంపీగా గెలుపొందినాడు,మచ్చలేని మహానాయకుడు దేశభక్తి గల నాయకుడు పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న బండి సంజయ్ నాయకత్వంలో రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణలో అధికారంలోకి రావడం ఖాయమని,బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి చిలుకూరి రమేష్ అన్నారు . ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు సిరిపురపు ప్రసాద్ ,గ్రామ పంచాయతీ 3వ,వార్డ్ నెంబర్ చిలుకూరి నాగమణి, సత్యవతి ,నాగమణి కొమ్మినేని సత్యనారాయణ ,జేష్ట నరేష్, సిరిపురపు పుల్లా రావు, గోపాల్ రావు, వందనపు సుబ్బు, కొండ సత్యనారాయణ, వెంకట్ లాలయ్య , కిరణ్,వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## దళితులకు అందని ద్రాక్ష ఎస్సీ కార్పొరేషన్ రుణాలు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, జూలూరుపాడు,జులై 11, ప్రజా పాలన ప్రతినిధి :కొత్తూరు గ్రామ పంచాయతీ పెద్ద హరిజనవాడ లో ఆదివారం జరిగిన ఒక కార్యక్రమంలో బహుజన్ సమాజ్ పార్టీ జూలూరుపాడు మండల అధ్యక్షుడు తంబర్ల నరసింహారావు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో దళితులకు ఎస్సీ కార్పొరేషన్ రుణాలు అందని ద్రాక్ష అయిందని ఆయన అన్నారు ,తెలంగాణ రాష్ట్రం వస్తే దళితులు ఎక్కువశాతం అభివృద్ధి చెందుతారు అనుకొని రాష్ట్ర సాధన లో పాల్గొని పోరాడిన దళితుల అన్యాయమే జరిగింది ఆయన అన్నారు దళితుడిని ముఖ్యమంత్రి చేస్తాను అని ముఖ్యమంత్రి దళితుల జీవితాలతో గారడి చేస్తున్నారని ఆయన అన్నారు , రాబోయే ఎన్నికలలో టిఆర్ఎస్ పార్టీ పతనం తప్పదని ఆయన అన్నారు,, దళితులకు 3 ఎకరాల వ్యవసాయ భూమి ఇస్తానని అన్నారు ,ఏమైంది అని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు, ఎస్సీ కార్పొరేషన్ రుణాలకు దిక్కులేదు కానీ ఇప్పుడు దళిత సాధికారత అని అంటున్నారు తెలంగాణ రాష్ట్రంలో అతి ఎక్కువ పేదవారు దళితులే రెక్కాడితే కానీ డొక్కాడని పరిస్థితి దళితుల ది ఎస్సీ కార్పొరేషన్ రుణాలు ఇస్తే తమ కాళ్ల మీద తాము నిలబడతామని అనుకుంటున్న దళితులకు రోజులు నెలలు గడుస్తున్నా రుణాలు ఇవ్వకపోవడం విడ్డూరమని ఆయన అన్నారు, ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దళితుల పరిస్థితి ఆలోచించి ఎస్సీ కార్పొరేషన్ రుణాలకు దరఖాస్తు చేసుకున్నా ప్రతి ఒక్కరికి రుణాలు మంజూరు చెయ్యాలని ఆయన డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో గార్లపాటి సైదులు ,కొత్త పల్లి గోపాల్ .వెంకటరామయ్య ,నవీన్ .తదితరులు పాల్గొన్నారు.

## యాచారం ఎంపీపీ అసత్య ఆరోపణలు మానుకోవాలి



ఇబ్రహీంపట్నం, జూలై 11 ప్రజాపాలన ప్రతినిధి : రంగారెడ్డి జిల్లా. ఇబ్రహింపట్నం నియోజకవర్గం యాచారం ఎంపీడీఓ పై యాచారం ఎంపీపీ అసత్య ఆరోపణలు మానుకోవాలి. అభివృద్ధి కి ఆటంకంగా మారిన ఎంపీపీ సుకన్య. విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించిన జడ్పీటీసీ చిన్నోల జంగమ్మ యాదయ్య, సర్పంచులు బండిమిది కృష్ణ మాదిగ, జగదీష్. మాట్లాడుతూ యాచారం ఎంపీడీఓ పై ఎంపీపీ అసత్య ఆరోపణలు మనుకోవాలని , %ు=ూ% యాచారం నాయకుల డిమాండ్. చేశారు. యాచార ఎంపీపీ అభివృద్ధి మీద దృష్టి పెట్టకుండా గొడవలు చేస్తున్నారన్నారు. యాచార మండలం కార్యాలయం సొంత అవసరాలకు వాడుకుంటున్నారని వారు అన్నారు. యాచారం ఎంపీడీఓ ఒక నిజాయితీ గల అధికారి పై ఆరోపణలు చేయడం సరిఅయింది కాదన్నారు. గతంలో మీద ఆరోపణల చేసి నిరూపించి లేక పోయారని, ఎంపీపీ అధికారులకు బెదిరింపులు పాల్పదుతున్నారని వారు తెలిపారు. ఎంపీపీ సూసైడ్ చేసుకుంటా అని చెప్పడం ఎంత వరకు సమంజసం. అని అన్నారు. మండలంలోని ఏ అధికారిని కూడాఎంపీపీ ప్రశాంతంగా పనిచేయించడం లేదని అన్నారు. ఎంపీపీ కార్యాలయం తన గెస్ట్ హౌస్ గా మార్చుకున్నారని ఎద్దేవా చేశారు. ఎంపీపీ పదవికి న్యాయం చేయక కపోతే రాజీనామా చేయాలని ,హుందా తనం కాపాడుకోవడం లో ఎంపీపీ విఫలమైందని ,ఎంపీడీఓ కార్యాలయం కు ఎంపీపీ తాళం వేస్తా అని అనటం ఎంతవరకు సమంజసం అని అన్నారు ఈ కార్యక్రమంలో తెరాస నాయకులు రమేష్ , కాజు , యాదయ్య , శంకర్ , తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ బీరప్ప స్వామి దేవాలయం నందు సీసీ కెమెరాల ఏర్పాటు



ఇబ్రహీంపట్నం, జూలై 11. ప్రజాపాలన ప్రతినిధి : రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని ఎలిమినేడు గ్రామంలో శ్రీ బీరప్ప స్వామి దేవాలయం నందు సీసీ కెమెరాల ఏర్పాటుకు ముఖ్యఅతిథిగా టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు క్యామ మల్లేష్ ముఖ్యఅతిథిగా పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ దేవాలయంలో గతంలో దొంగతనం జరిగిందని అందుకుగాను దేవాలయ భద్రత దృష్ట్యా ఈ సీసీ కెమెరాలు పోలీసు వారి సూచన మేరకు దాతల సహకారంతో ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు . ఈ ఆలయ అభివృద్ధి కోసం ఎమ్మెల్సీ ఎగ్గే మల్లేష్ మరియు స్థానిక ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి గారి సహకారంతో సిసి రోడ్లు లైటింగ్ ఏర్పాటు చేస్తానని చెప్పారు. కురుమ కులస్తులు అందరూ అన్ని రంగాలలో ముందు ఉండాలని చెప్పారు ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ప్రతాప్ రెడ్డి గారు గ్రామ సర్పంచ్ అశోక్ వర్ధన్ రెడ్డి ఉపసర్పంచ్ మార్తా మరియు వార్డు మెంబర్లు కురుమ కుల బాంధవులు తదితరులు పాల్గొన్నారు.

# పేదల ఉపాది లాక్కుంటే ప్రతిఘటన తప్పదు

**సాగులో ఉన్న రైతులకు రైతు బంధు పథకం అమలు చేయాలి: మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య**




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ,కొత్తగూడెం , జులై 11 ,ప్రజా పాలన ,ప్రతినిధి : అనేక దశాబ్ధాలుగా పోడు భూములను సాగుచేసుకొని జీవనం సాగిస్తున్న గిరిజన, గిరిజనేతర పేదలపట్ల టీఆర్ఎస్ ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తోందని, ప్రభుత్వం తన విధానం మార్చుకోని పోడు భూముల నుంచి అటవీశాఖ అధికారులను వెనక్కు పంపాలని లి మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య, న్యూడెమోక్రసిబద్రాద్రి కొత్తగూడెం జిల్లాకార్యదర్శి కెచ్చలరంగారెడ్డిలి డిమాండ్ చేశారు. ఆదివారం ఇష్టా ఆఫీసు లో ముక్యులతో జరిగిన సమావేశం లో మాట్లాడుతు ,పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని, 2005 అటవీహక్కుల చట్టం పకడ్బందీగా అమలు చేయాలని, భూముల ఆక్రమణ, కందకాల తవ్వకాలను నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ చెశారులి హరితహారం పేరుతో పోడు భూములను లాక్కుని పేదలకు ఉరివేస్తే కేసీఆర్‌కు కూడా ఉరివేసేందుకు ప్రజలు వెనుకాడబోరని హెచ్చరించారు. పెట్టుబడిదారులకు, పారిశ్రామిక వేత్తలకు, పరిశ్రమలకు, ప్రాజెక్టులకు లక్షలాది ఎకరాల భుములకు కట్టబెడుతున్న ప్రభుత్వం పేదలకు మూడు ఎకరాల భూమిని ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. మంత్రులు, అధికార పార్టీ ఎమ్మెల్యే కోట్లాది రూపాయల. భూములను కబ్జాచేసి ఆక్రమిస్తే ఈ ప్రభుత్వం ఒక్కరిపైకూడా కేసులు పెట్టలేదని, కానీ భూమిలేని నిరుపేదలు జీవనం కోసం భూములను సాగుచేస్తుంటే వారిపై నిర్భందాలు ప్రయోగించి, కేసులు పెట్టి, ఉగ్రవాదులని పెట్టే ఫిడి యాక్టులు నమోదు చేసి నెలల కొద్ది జైళ్ళో నిర్భందించడం దుర్మార్గమైందనిఅనారు. ఇందుకేనా తెలంగాణ సాధించుకుందని ప్రశ్నించారు. ప్రజల పోరాటాలు, త్యాగాలతో రాష్ట్రాన్ని సందించి పెట్టి అధికారిని కట్టబెడితె రాష్ట్రాన్ని పాలిస్తున్న కేసీఆర్ ఆ ప్రజలపైనే పగబట్టి ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. ఏ పేదలైతే సబ్బండ వర్గాలు తెలంగాణకోసం పోరాడారో ఆ పేదలే కేసీఆర్ ప్రభుత్వానికి గుణపాఠం చెపుతామన్నారుఅనారు. అనేక పోరాటాలతో సాధించుకున్న అటవీహక్కుల చట్టానికి కేసీఆర్ తూట్లు పొడుస్తున్నాడుని, అడవులపై సర్వహక్కులు గిరిజనులవేనని, ఆ గిరిజనులను భూముల నుంచి దూరం చేసే కుట్ర చేస్తే ఉద్యమాలు తప్పవని హెచ్చరించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు బంధు పథకం భూస్వాముల జేబులు నింపుతోందని, బ్రతుకుదెరువుకోసం పోడు సాగుచేసుకుంటున్న పేదలకు పథకాన్ని ఎందుకు అమలు చేయరని ప్రశ్నించారు. పోడు రైతులను నిర్భందాలు ప్రయోగిస్తూ కవ్వింపు చర్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఓపక్క పోడు భూముల సాగుదారుల పేదలతో కలిసి పోరాటాలు సాగుతుంటే మరో పక్క హరితహారం పేరుతో ఎమ్మెల్యేలు, ఎంపీలో, టీఆర్ఎస్ నాయకులు అధికారులతో కలిసి పోడు భూముల అన్యాక్రాంతంకోసం ప్రణాళికలు రచిస్తున్నారని, పోడు భూముల్లోకి వస్తే ఉరుకొమని హెచ్చరించారు. ఇప్పటి క్తై న కె.సి. అర్ స్పందించి పోడు సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చెశారు లెని న్యూడెమ్క్రెసీ అందోళనలు ఉద్రుతం హెచ్చరించారు. న్యూడెమోక్రసి రాష్ట నాయకురాలు చంద్ర అరుణ, జిల్లానాయకులుమాచర్ల సత్యం,ముద్ద బిక్షం, డివిజన్ నాయకులు అర్ . యస్ బోస్ . అర్. మదుసూదన్ రెడ్డి,డి,ప్రసాద్ ,ఎన్. సంజీవ్, పట్టణకార్యదర్శి పి. సతీష్.నాయకులు బుర్రవెంకన్న ,వీరబ్రమ్మహాచారి, గుండాలవెంకన్న,యం. చంద్రశేఖర్ తదితరులుపాల్గొనారు.

## తెలంగాణలో చురుగ్గా కదులుతున్న రుతుపవనాలు



హైదరాబాద్: పశ్చిమ మధ్య, వాయువ్య బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడింది. ఉత్తరాంధ్ర, దక్షిణ ఒడిశా తీరాల్లో ఏర్పడ్డ అల్పపీడన ప్రభావంతో దేశంలో తూర్పు, పశ్చిమ ప్రాంతాల మధ్య గాలులతో ద్రోణిగా మారిందని వాతావరణ శాఖ పేర్కొంది. కొన్ని చోట్ల భారీ నుంచి అతి భారీ వర్షాలు పడే అవకాశం ఉంది. అల్పపీడనం ప్రభావంతో తెలుగురాష్ట్రాల్లో విస్తారంగా వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. తెలంగాణలో చురుగ్గా రుతుపవనాలు కదులుతున్నట్లు వాతావరణ శాఖ తెలిపింది. రాగల మూడ్రోజుల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. తీరం వెంబడి 60 కి.మీ వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉంది.

## ఉద్యోగాలను భర్తీ చేయాలి, నిరుద్యోగ భృతి వెంటనే చెల్లించాలి: బీజేవైఎం డిమాండ్



శేరిలింగంపల్లి, ప్రజాపాలన ప్రతినిధి : శేరిలింగంపల్లి అసెంబ్లీ, బీజేవైఎం మియపూర్, హాఫీజ్ పేట్ డివిజన్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఖాళీగా ఉన్న రెండు లక్షల ఉద్యోగాలను భర్తీ చేయాలనీ, నిరుద్యోగ భృతి వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ సీఎం కేసీఆర్ దిష్టి బొమ్మ దగ్ధం చేయడం జరిగింది. బీజేవైయం జిల్లా ప్రధాన కార్యదర్శి కుమ్మరి జితేందర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో యువకుల పాత్ర కీలకం, యువకులు తమ ఉద్యోగలు తమకే చెందాలని ఆత్మబలిదానాలు చేసుకొని, కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రన్నీ అప్పుల పాలు చేసిన సీఎం కేసీఆర్ ,వెంటనే గత ఎన్నికల్లో చేసిన వాగ్ధనాని నిలపెట్టుకోవలని, నిరుద్యోగ భృతి రూ. 3,116/-, రాష్ట్ర వ్యాప్తంగా ఖాళీగా ఉన్న 2 లక్షలకు పైగా ఉద్యోగలని భర్తీ చేయాలని బీజేవైయం డిమాండ్ చేస్తుందని వారు తెలిపారు, ఈ కార్యక్రమంలో బీజేపీ మియపూర్ డివిజన్ అధ్యక్షులు మాణిక్యా రావు, బీజేవైయం నాయకులు రాజేందర్ రెడ్డి , బీజేవైయం మియపూర్ డివిజన్ అధ్యక్షులు సిద్దూ ,బీజేవైయం నాయకులు సాయి సుకుమార్ పటేల్, గోవింద్ ,రమేష్ ,విక్కీ ,విశాల్ ,వెంకట్ , నాయక్ ,మనోజ్, ఇతరులు పాల్గొన్నారు.

## పట్టణ ప్రగతి కార్యక్రమంలో జిహెచ్ఎంసి సిబ్బందికి ఘన సన్మానం భేరీ రామచందర్ యాదవ్



శేరిలింగంపల్లి, ప్రజాపాలన ప్రతినిధి : గచ్చిబౌలి డివిజన్ నేతాజీ నగర్ లో పట్టణ ప్రగతి కార్యక్రమంలో భాగంగా నేతాజీ నగర్ నల్లగండ్ల చెరువు కట్ట దగ్గర స్వచ్ఛభారత్ కార్యక్రమం చేపట్టారు. కార్పొరేటర్ గంగాధర్ రెడ్డితో కలిసి అసోసియేషన్ అధ్యక్షులు భేరీ రామచందర్ యాదవ్ హరితహారంలో భాగంగా చెట్ల మొక్కలు నాటారు. అనంతరం వారు మాట్లాడుతూ శుభ్రత విషయంలో అందరూ కూడా జాగ్రత్తలు పాటించాలి మన పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, నాటిన మొక్కలను చుట్టుపక్కల ఉన్న ఇంటి యజమానులు చెట్లు మొక్కలను రక్షించాలని కోరారు. కాలనీ ప్రజలు రేషన్ షాప్ లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని చాలా దూరం దూరం వెళ్లి నల్లగండ్ల గ్రామంలో గోపి నగర్ కాలనీలో నెహ్రూ నగర్ కాలనీలో పోయి తెచ్చుకుంటున్నారని కార్పొరేటర్ గంగాధర్ రెడ్డిని రేషన్ షాప్ నేతాజీ నగర్ లో ఏర్పాటు చేయాలని భేరి రామచందర్ యాదవ్ కార్పొరేటర్ ని కోరారు. ప్రతిరోజు కాలనీలో శుభ్రత విషయంలో సేవలందిస్తున్న ట్వంటీ జిహెచ్ఎంసి సిబ్బందిని, జవాన్ ఈశ్వరుని మిగతా సిబ్బందిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి సిబ్బంది సూపర్వైజర్ భరత్, జవాన్ ఈశ్వర్., జిలాని, రాజేష్. దాస్ ఎంటమాలజీ సిబ్బంది శివ, రవి ,యాదయ్య, వెంకటయ్య, రమేష్ రాజు రాఘవేంద్ర, బంజారా సమితి అధ్యక్షులు హనుమంతు నాయక్, కాలనీ ఉపాధ్యక్షులు నాయుడు, గౌరవ అధ్యక్షులు కే నరసింహ యాదవ్, పుల్లయ్య గౌడ్, కుమార్, ముదిరాజ్, శంకర్, నాయక్, గణేష్, నాయక్, బాలరాజ్, సాగర్, వినయ్, ప్రకాష్, శివ ,శ్రీను వాసు బ్రహ్మయ్య నాగరాజు, మహిళా సోదరీమణులు ఆశ బేగం, రాధా రాణి రెడ్డి లక్ష్మమ్మ, సుశీలమ్మ, అంజమ్మ, ప్రమీల, చెల్లమ్మ, అనురాధ, జయమ్మ, సౌజన్య పాల్గొన్నారు.

## సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులకు కార్పోరేటర్ ఆదేశాలు



శేరిలింగంపల్లి, ప్రజాపాలన ప్రతినిధి : చందానగర్ డివిజన్ లోని ఆదర్శనగర్,శాంతి నగర్,పిఏ నగర్ కాలనిలలో జీహెచ్ఎంసీ, హెచ్ఎండబ్ల్యూఎస్, విద్యుత్ శాఖ అధికారులతో కలిసి చందానగర్ డివిజన్ కార్పోరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి పాదయాత్ర నిర్వహించారు. కాలనీలలో కాలని వాసులు సమస్యలను కార్పోరేటర్ దృష్టికి తీసుకొచ్చారు. ఆదర్శ నగర్ కాలని వాసులు కాలనిలో అంతర్గత రోడ్లు సరిగ్గా లేవని రోడ్లు నిర్మించాలని కోరారు. సమస్యలను వెంటనే పరిష్కరించాలని కాలని నుతన రోడ్లు నిర్మాణం చేపట్టాలని అధికారులను సూచించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రతతో ఉంటే అందరు ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. కాలని వాసులు హరితహరంలో భాగంగా ప్రతి ఒక్కరు తమ ఇంటి ముందు ఆవరణంలో మొక్కలు నాటాలని తేలిపారు. ఈ కార్యక్రమంలో చందానగర్ డివిజన్ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రఘునాథరెడ్డి, అధికారులు ఏఈ అనురాగ్, వినయ్, జనరల్ మేనేజర్ సునిత, శీవ,టిఆర్ఎస్ నాయకులు ఓ.వేంకటేష్, నాగరాజు, గుడ్ల ధనలక్ష్మి, అక్బర్ ఖాన్, దాస్, జేవి.రావు రాజుకృష్ణయ్య, సితరాం రెడ్డి శ్రీనివాస్ రాంచందర్, బిక్షపతి, దాసరి గోపి, సందింప్ రెడ్డి, వరలక్ష్మి, పార్వతి, కోండల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## బండి సంజయ్ జన్మదిన వేడుకలు సందర్భంగా ప్రత్యేక పూజలు జిలుకర యాకన్న



మహబూబాబాద్ జిల్లా ,నెల్లికుదురు మండలం, జులై 11, ప్రజా పాలన ప్రతినిధి :తెలంగాణ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ పుట్టినరోజు సందర్భంగా ఎర్రబెల్లి గూడెం లో హనుమాన్ గుడి వద్ద బిజెపి గ్రామ పార్టీ అధ్యక్షులు జిలుకర యాకయ్య ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించినారు ,గ్రామ పార్టీ అధ్యక్షుడు జిలకర యాకన్న మాట్లాడుతూ రానున్న రోజులలో తెలంగాణలో బిజెపి పార్టీ జెండా ఎగరవేయడం కాయం మానుకోటలో జాటోత్ హుస్సేన్ నాయక్ గెలుపు కూడా ఖాయమని అన్నారు ఈ కార్యక్రమంలో కడియం ప్రవీణ్ గంగుల ఎల్లయ్య జిలకర మహేష్ చింటూ తదితరులు పాల్గొన్నారు



## అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ళు, ఇళ్ళ స్థలాలు కేటాయించాలి

కూకట్ పల్లి :(ప్రజాపాలన)టిడబ్ల్యూజెఎఫ్ మేడ్చల్ నియోజకవర్గ సమావేశం తీర్మానం చేశారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా లోని అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ళు, ఇళ్ళ స్థలాలు కేటాయించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ (టిడబ్ల్యూజెఎఫ్) మేడ్చల్ నియోజకవర్గ సమావేశం తీర్మానించింది. ఆదివారం నాగారంలోని సెరినిటీ మోడల్ హై స్కూల్ లో జరిగిన టిడబ్ల్యూజెఎఫ్ మేడ్చల్ నియోజకవర్గ స్థాయి సమావేశానికి జిల్లా అధ్యక్షులు తన్నీరు శ్రీనివాస్ అధ్యక్షతన వహించారు. సమావేశానికి ఐఎఫ్ డబ్ల్యూజె జాతీయ కౌన్సిల్ సభ్యులు మెరుగు చంద్రమోహన్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బెలిదే అశోక్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎంపల్లి పద్మారెడ్డి జిల్లా కార్యదర్శి యావపురం రవి, కోశాధికారి కళ్యాణ చక్రవర్తి లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేడ్చల్ నియోజకవర్గ నూతన కమిటీని ఎన్నుకున్నారు కమిటీ అధ్యక్షులు గా బుర్ర శ్రీధర్ ఉపాధ్యక్షులుగా జి పరుశురాం ప్రధాన కార్యదర్శిగా యాట రాజు, సంయుక్త కార్యదర్శులుగా కీసర రవి కుమార్, ఎం. విష్ణుమోహన్, ఆర్గనైజింగ్ కార్యదర్శులుగా బి. దినకర్, ఆవుల భాస్కర్ రావు, కోశాధికారిగా ఆర్. సతీష్ గౌడ్ ను ఎన్నుకున్నారు. ఇటీవల జిల్లా కమిటీ ఉపాధ్యక్షులుగా ఎన్నికైన పటేల్ నరసింహులు, సంయుక్త కార్యదర్శి టి. రమేష్, ఆర్గనైజింగ్ కార్యదర్శి వి. రాము లతో పాటు మేడ్చల్ నియోజక వర్గ నూతన కార్యవర్గాన్ని ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు.

## ఎన్ ఆర్ ఐ సెల్ ఖతర్ ఆధ్వర్యంలో ఘనంగా బండి సంజయ్ జన్మదిన వేడుకలు



కొడిమ్యాల, జూలై 11 (ప్రజాపాలన ప్రతినిధి): తెలంగాణ బిజెపి ఎన్నారై సెల్ కన్వీనర్ విలాసాగరం వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ కుమార్ జన్మదినోత్సవాన్ని కేక్ కట్ చేసి వేడుకలు జరుపుకున్నారు. ఈ వేడుకల్లో వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సంజయన్న ఇలాంటి ఎన్నో పుట్టినరోజు వేడుకల్ని జరుపుకోవాలని వీరి నాయకత్వంలో 2023 లో భాజాపా ప్రభుత్వం ఏర్పాడలని తెలిపారు. ఈవేడుకల్లో నరేష్ పంచిత, శేఖర్, మహేష్, శివప్రసాద్ నారాయణ పాల్గొన్నారు.

## మధిరలో ఘనంగా బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ పుట్టినరోజు వేడుకలు



మధిర ప్రజా పాలన ప్రతినిధి 11వ తేదీ మున్సిపాలిటీఈరోజు మధిర పట్టణ బీజేవైఎం కమిటీ. ఆధ్యర్యములో బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, బండి సంజయ్ కుమార్ గారి జన్మదిన వేడుకలు, ఘనంగా నిర్వహించటం జరిగింది. బీజేవైఎం జిల్లా కార్యదర్శి, కాసినా నాగభూషణం సహకారముతో, కేక్ కట్ చేసి, శ్రీ బండి సంజయ్ గార్కి జన్మదిన శుభాకాంక్షలు తెల్పిన బీజేపీ నాయకులు. ఈకార్యక్రమములో బీజేపీ పట్టణ అధ్యక్షుడు, పాపట్ల రమేష్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు, చిలువేరు సాంబశివరావు, బీజేపీ జిల్లా నాయకులు, రామిశెట్టి నాగేశ్వరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు, కుంచం కృష్ణారావు,పట్టణ ప్రధాన కార్యదర్శి, పగడాల నాగేంద్రబాబు, పాల్గున్నారు.

### బొందల గడ్డ వేలం వేయకుండా నిలుపుదల చేయాలని వినతి

శేరిలింగంపల్లి, ప్రజాపాలన ప్రతినిధి : మాదాపూర్ డివిజన్ కాంటెస్టెడ్ కార్పొరేటర్ జి.రాధాకృష్ణ యాదవ్ ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం ఇజ్యత్నగర్ ఖానమెట్ సర్వే నెంబర్ 41/14 ఉన్న బొందల గడ్డ ను ఈ తెలంగాణ గవర్నమెంట్ గత 30సంవత్సరాలనుండి కాలనీ వాసులు వారి కుటుంబికులు చనిపోతే బొందలు పెట్టి వారి గుర్తుగా సమాధులు నిర్మించి వారికిపూజలు నిర్వహించడం జరుగుతుంది. అలాంటి బొందల గడ్డ ను వేలం వేయకుండా నిలుపుదల చేయాలని సంజయ్ అన్నకి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. సంజయ్ మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ ప్రతి ఊర్లో ప్రతి కాలనీ లో ఉన్న బొందల గడ్డ ను స్వర్గధామం పేరుతో అభివృద్ధి కోసం నిధులు కేటాయించి డెవలప్మెంట్ చెయ్యాలి అంటే ఉన్న బొందల గడ్డ ను తీసివేయడం మంచి పద్దతి కాదు అని తెలంగాణ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. రాధాకృష్ణ యాదవ్ మాట్లాడుతూ ఈ తెలంగాణ ప్రభుత్వం పేదల బొందల గడ్డను గద్దలా ఎగరేసుకుపోవాలని చూస్తుంది అని ఈ బొందల గడ్డ కాలనీ వారికి వదలక పోతే బీసీ, ఎస్. టి, ఎస్. సి, వారి తరుపున న్యాయ పోరాటం చెయ్యడానికి కూడా సిద్ధంగా ఉన్నాను అన్నారు. కార్యక్రమంలో శేరి లింగంపల్లి నియోజకవర్గం బిజెపి నాయకులు నర్సింహా యాదవ్, డివిజన్ ఉపాధ్యక్షులు రాజేశ్వర్ రెడ్డి, డివిజన్ ప్రధాన కార్యదర్శి టీవీ. మదనాచారి, సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, బాలాకుమార్ కాలనీ వాసులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్రం పట్టణ ప్రగతిలో పచ్చదనం

బాలాపూర్: జులై 11, ప్రజాపాలన ప్రతినిధి: పట్టణ ప్రగతి భాగంలో హరితహారం ప్రతి ఇంటింటికీ ఆరు మొక్కలను నాటి వాటిని సంరక్షించే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి పేర్కొన్నారు. మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్ పెట్ మున్సిపల్ కార్పొరేషన్ లో 30 వ డివిజన్ కార్పొరేటర్ భీమిడి స్వప్న జంగారెడ్డి ఆధ్వర్యంలో ఎం. సి .ఆర్ కాలనీలో 3 వ విడత పట్టణ ప్రగతి కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విద్యా శాఖ మంత్రి పాల్గొని కార్పొరేషన్ అధికారులు, ప్రజా ప్రతినిధులు, స్థానిక కాలనీ వాసులతో కలిసి శనివారం నాడు నియోజకవర్గ ఎమ్మెల్యే రాష్ట్ర విద్యా శాఖ మంత్రి పటోళ్ల సబితా ఇంద్రారెడ్డి మొక్కలు నాటారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ..... పట్టణ ప్రగతి లో భాగంగా నగరాల,అభివృద్ధి కి 2,211 కోట్లు ఖర్చు చేసిన రాష్ట్ర ప్రభుత్వం అని అన్నారు. కార్పొరేషన్ లు,మునిసిపాలిటీ లలో సమీకృత మార్కెట్లకు కొరకు రాష్ట్ర కృషి చేస్తుందని చెప్పారు. మురుగు కాలువలు శుభ్రం చేస్తూ,పూడిక తీస్తూ పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి, పెట్టిన ప్రభుత్వాన్ని మంత్రి అన్నారు. తడి,పొడి చెత్త వేరువేరుగా వేసేలా ప్రజలకు అవగాహన కల్పించడం ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని కోరారు. సీజనల్ వ్యాధులు ప్రజల దరి చేరకుండా హరితహారం వల్ల వాతావరణం మార్పు చెందుతుందన్నారు. పట్టణ ప్రగతి లో భాగంగా దోమల నివారణకు ఫాగింగ్,యాంటీ లార్వా ద్రావనాలను పిచికారీ చేయటం,తాగు నీటి సరఫరా ట్యాంకుల ను శుభ్రం చేస్తూ,శిథిలాలు, వ్యర్థాలు, పిచ్చి మొక్కలు తొలగించి, పరిశుభ్రత పరిరక్షణ వల్ల మంచి ఫలితాలు వస్తున్నాయనీ చెప్పారు. గ్రామాల్లో లాగా పట్టణాల్లోనూ ప్రకృతి వనాలు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి ఆలోచన విధానం పట్టణ ప్రగతి కార్యక్రమం విజయవంతం అవడంతో కృతజ్ఞతలు తెలియజేశారు. పట్టణ ప్రగతికి ప్రజల నుండి విశేష స్పందన లభించిందినీ ఇదే స్ఫూర్తి అందరూ నిరంతరం కొనసాగాలినీ కోరారు. పాఠశాలలు, ఆరోగ్య కేంద్రాలు,వైకుంఠ దామలు,బస్ స్టాండ్ లు,జన సమ్మర్థ ప్రాంతాల్లో పారిశుధ్య నిర్వహణ కు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రతి నెల రాష్ట్రంలో ని మునిసిపాలిటీ లు,కార్పొరేషన్ లకు పట్టణ ప్రగతి లో భాగంగా 148 కోట్ల నిధులు నేరుగా విడుదల అవుతున్నాయన్నారు. గ్రీన్ బడ్జెట్ కోసం 10 శాతం కేటాయించారు, ప్రతి ఇంటి వద్ద అందించిన ఆరు మొక్కలను తప్పకుండా నాటి సంరక్షించాలినీ తెలిపారు. అంతర్గత రోడ్లు,వెంచర్ లలో ఓపెన్ స్థలాలు,పాఠశాలలు, ఆస్పత్రులు, ఇతర కార్యాలయాల వద్ద మొక్కలు నాటి హరిత తెలంగాణ రాష్ట్ర కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలన్నారు.



ప్రభుత్వం తీసుకున్న చర్యలతో,గత ఆరు దఫాలుగా నిర్వహించిన హరితహారం తో తెలంగాణ లో 33 శాతం కు పెరిగిన అడవులు ఉన్నాయని అన్నారు. భవిష్యత్తు తరాలకు మంచి వాతావరణం ఇవ్వాలంటే అందరూ మొక్కలు నాటాలినీ మంత్రి అన్నారు. కరోనా మహమ్మారి మొదటి వేవ్ సందర్భంగా తెల్ల రేషన్ కార్డులు ఉన్న వారికి ఒక్కో వ్యక్తికి 12 కిలోలు,ఖాతాలో 1500 రూపాయలు వేయటం జరిగిందనీ, రెండో వేవ్ సందర్భంగా ఒక్కో వ్యక్తికి పది కిలోల చొప్పున ఉచిత బియ్యం రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చారు. కరోనా వల్ల ఇబ్బందుల్లో ఉన్న వారికి స్వచ్ఛంద%శీ%గా సరుకులు పంపిణీ కి ముందుకు వచ్చిన బ్రాహ్మణ సేవ సంఘం వారికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేయర్ పారిజాత నరసింహ్మా రెడ్డి, డిప్యూటీ మేయర్ ఇబ్రమ్ శేఖర్, స్థానిక కార్పొరేటర్ బిమిడి స్వప్న జంగారెడ్డి, కార్పొరేటర్లు, కార్పొరేషన్ కమిషనర్ కృష్ణమోహన్ రెడ్డి, డీ ఈ అశోక్ రెడ్డి, ఏఈ రాంప్రసాద్ రెడ్డి, మేనేజర్ శ్రీధర్ రెడ్డి, నాయకులు,అధికారులు స్థానిక కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## కేర్చిపలికి రద్దయిన ఆర్టీసీ బస్సును పునరుద్ధరణ చేయాలి.సిపిఎం డిమాండ్



వలిగొండ ప్రజా పాలన ప్రతినిధి మండల పరిధిలోని కెర్చిపల్లి గ్రామంలో నైట్ హాల్ట్ చేసే బస్సు రద్దు కావడంతో గ్రామ ప్రజలు,ప్రయాణికులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని వెంటనే నైట్ హాల్ట్ బస్సును పునరుద్ధరణ చేయాలని, గ్రామానికి లింక్ రోడ్లుగా ఉన్న కేర్చిపల్లి నుండి మొగిలిపాక వరకు అదే విధంగా కేర్చుపల్లి నుండి సుంకిషాల వరకు కేర్చిపల్లి కదిరేనిగూడం వరకు గల రోడ్లు బురదతో గ్రామనికి చెందిన పంట పొలలోకి వెళ్లే రైతులకు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వెంటనే ఈ మూడు గ్రామాల లింకు రోడ్లను బిటి రోడ్డుగా మార్చాలని సిపిఎం మండల కార్యదర్శి మద్దెల రాజయ్య, జిల్లా కమిటీ సభ్యుడు సిర్పంగి స్వామి లు డిమాండ్ చేశారు. శనివారం రాత్రి కేర్చిపల్లి గ్రామంలో సిపిఎం గ్రామ శాఖ 6 మహాసభ దయ్యాల సత్యరాములు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన వారు మాట్లాడుతూ గ్రామంలోని ప్రజలు లింకు రోడ్ల సమస్యలతో అనేక ఇబ్బందులు పడుతున్నారని,వెంటనే ప్రభుత్వం లింకు రోడ్ల సమస్యలు పరిష్కారం చేసి ప్రజల సమస్యలు పరిష్కారం చేయాలని, అదే విధంగా గతంలో గ్రామానికి నైట్ హాల్ట్ బస్సు వచ్చేదని, ఈ మధ్యకాలంలో ఆది నిలిచిపోయిందని దాన్ని తిరిగి పునరుద్ధరణ చేయాలని డిమాండ్ చేశారు. ప్రజలకు బస్సు సౌకర్యం లేకపోవడంతో . భువనగిరి నుంచి వలిగొండ నుంచి వచ్చే ప్రయాణికులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే నిలిచిపోయిన బస్సును పునరుద్ధరణ చేసి ప్రజల సమస్యలు పరిష్కారం చేయాలని వారు డిమాండ్ చేశారు. గ్రామంలో అనేక వార్డుల్లో కనీసం సిసి రోడ్లు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేదని, వెంటనే ప్రభుత్వం స్థానిక ప్రజాప్రతినిధులు చర్యలు తీసుకుని వాటిని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు తుర్కపల్లి సురేందర్,కందాడి సత్తిరెడ్డి, డివైఎఫ్ఐ మండల నాయకులు కవిడే సురేష్,లు పాల్గొని మాట్లాడగా అనంతరం గ్రామ శాఖ నూతన కార్యదర్శిగా దయ్యాల సహాయ కార్యదర్శిగా లోడే మల్లేశం లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సమావేశంలో సిపిఎం గ్రామ శాఖ నాయకులు. కందగట్ల సాయి రెడ్డి, దయ్యాల మల్లేశం, కలుకూరి రామచంద్రం, కలుకురి వెంకటేశం,తదితరులు పాల్గొన్నారు.

## వేయని కరోనా టీకాకు - పత్రం

యాదాద్రి – భువనగిరి జూలై 11 ప్రజాపాలన : ప్రపంచాన్ని గడగడలాడిస్తున్న కరోనా మహమ్మారి అందరి బాటుకులను కుదేలు చేసింది. కరోనా మహమ్మారి బారిన పడకుండా ప్రజలను కాపాడడానికి ప్రభుత్వం వివిధ రకాల వ్యాక్సిన్ కు అనుమతులు ఇచ్చింది. 18 సంవత్సరాల వయసు పైబడిన వారందరికీ ఉచితంగా వ్యాక్సిన్ చేయమని రాష్ట్ర ప్రభుత్వం అనుమతులు జారీ చేశాయి. వ్యాక్సిన్ అమలు పరచడంలో వివిధ రాష్ట్రాల్లో వివిధ రకాలుగా అవకతవకలు జరుగుతున్నాయి. మచ్చుకు కొన్ని చూడండి. బీహార్ రాష్ట్రం చాప్రలో ఆరోగ్య సిబ్బంది సిరంజీలు మందు ఎక్కించండి వాక్సిన్ వేశారనే వార్తా చక్కర్లు కొడుతున్నది. ఉత్తర్ ప్రదేశ్ అక్బర్ పూర్, మర్ హౌలీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 50 సంవత్సరాల మహిళకు ఏకంగా రెండు వ్యాక్సిన్ లు వచ్చినట్టు వార్త చక్కర్లు. అలిఘర్ జిల్లాలో 29 వాక్సిన్ నింపిన సిరంజీలు చెత్త బుట్టలో పడవేసినది అనే కారణంగా ఆరోగ్య కార్యకర్తపై పోలీసులు కేసు నమోదు చేశారు. అచ్చం ఇలాంటి సంఘటన యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చోటుచేసుకున్నది. భువనగిరి మండలానికి చెందిన ఒక మహిళ తనకు తెలిసిన వారి ద్వారా కోవిడ్ ఆప్ లో మొదటి డోస్ వ్యాక్సిన్ కోసం ఏప్రిల్ 18 వ తేదీన పేరు నమోదు చేసుకున్నది. ఐ.డి. 30737923584300 నెంబర్ తో రిజిస్టర్ ఐనట్లు సెల్ ఫోన్ కు సంక్షిప్త సందేశం అందినది. తుర్కపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏప్రిల్ 19 వ తేదీన సాయంత్రం 8.02 గంటలకు వాక్సిన్ మొదటి డోస్ బ్యాచ్ నెంబర్ : 41212054 "ఏ.మాధవి" అనే ఆరోగ్య కార్యకర్త విజయవంతంగా వేసినట్లు సెల్ ఫోన్ కు సంక్షిప్త సందేశం అందినది. సదరు మహిళ అసలు తను ఆ రోజు తుర్కపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వెళ్లలేదని చెబుతున్నది. కానీ తన ఆధార్ పైన వేరే ఎవరికో మొదటి డోస్ వ్యాక్సిన్ వేసి తనకు వేసినట్లు రికార్డులలో నమోదు చేసినట్లు కనిపిస్తోంది. ఆరోపణ ఉన్నది. తిరిగి జులై 9 వ తేదీన సెల్ ఫోన్ కు సంక్షిప్త సందేశం అందినది. సారాంశం ఏమిటంటే వ్యాక్సిన్ రెండో డోస్ చివరి తేదీ జులై 12న ఉన్నది పేరు నమోదు చేసుకోవాలని ఆదేశం. అసలు వ్యాక్సిన్ వేయకుండానే వేసినట్లు ఇలాంటి అసత్య సమాచారం రావడంతో ప్రజలు ఆందోళనలో ఉన్నారు. ఇలాంటి పరిస్థితిలో గ్రామీణ ప్రాంత ప్రజలు వ్యాక్సిన్ వేసుకోవడానికి వెనుకాడుతున్నారు. ప్రజల ఆరోగ్యం కాపాడాలి అని రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన మంచి పనికి తూట్లు పడుతున్నాయి. ఇలాంటి తప్పిదాలను పై అధికారులు వెంటనే గుర్తించి ముందు ముందు ఇలాంటి పొరపాట్లు జరగకుండా చూసి ప్రజలకు వ్యాక్సిన్ పైన నమ్మకం కలిగే విధంగా పని చేయాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## చందానగర్ హైవేపై ఫుట్ ఓవర్ బ్రిడ్జి పనులు త్వరితగతిన పూర్తిచేయాలని డిమాండ్



శేరిలింగంపల్లి, ప్రజాపాలన ప్రతినిధి : శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని చందానగర్ హైవేపై ఓపెన్ డ్రైన్ నిర్మించి ఏళ్లు గడుస్తున్నా ప్రణాళికా లోపం కారణంగా ప్రజల ప్రాణాలకు శాపంగా మారిందని బిజెపి రాష్ట్ర నేత కసిరెడ్డి భాస్కరరెడ్డి అన్నారు. స్థానికుల ఫిర్యాదు మేరకు డ్రైన్ ను పరిశీంచి, డిసి సుధాంషు దృష్టికి తీసుకు వచ్చి వెంటనే పరిష్కరించాలని కోరడం జరిగింది. ఈ సందర్భంగా కసిరెడ్డి భాస్కరరెడ్డి మాట్లాడుతూ ప్రజల ప్రాణాలతో అధికారులు చెలగాటమాడుతున్నాం న్నారు. స్థానిక కార్పొరేటర్ కు, అధికారులకు ఈ విషయం తెలియదా%ాా%? లేక తెలిసికూడా అలసత్వం వహిస్తున్నారో తెలియడం లేదన్నారు. చందానగర్ హైవేపై ఫుట్ ఓవర్ బ్రిడ్జి పనులు దీర్ఘకాలికంగా జరుగడం, ఓపెన్ డ్రైన్ పూర్తిగా శిథిలమై పని చేయకపోవడం ప్రజలకు శాపంగా తయారై, ప్రమాదాలు జరుగుతున్నాయని ఇకనైన వెంటనే హైవేపై ఫుట్ ఓవర్ బ్రిడ్జి పనులను త్వరితగతిన పూర్తిచేయాలని, పూర్తిగా శిథిలమైన ఓపెన్ డ్రైన్ పనిచేసేలా చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు.

Ph : 040-23233989
SNEHA MACS Ltd.
"THE SNEHA MUTUALLY AIDED CO-OPERATIVE THRIFT AND CREDIT SOCIETY LIMITED."
E-mail : info.hyd@snehamacsltd.com
Visit us : www.snehamacsltd.com
బహుజన బ్యాంకు నిర్మాణం కోసం
రండి.. కదలి రండి...!
బహుజన ఆర్థికాభివృద్ధితోనే కులరహిత సమాజం ఏర్పడుతుంది. - డా॥ బి.ఆర్. అంబేద్కర్
బ్యాంకులు, బహుజనులకు అప్పులు సరిగా ఇవ్వట్లేదు అనేది బహిరంగ రహస్యం, స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో ఆపరేటివ్ సొసైటిని గత 12 సం॥ల క్రితం స్థాపించి, 30 వేల కుటుంబాలకు ఆర్థిక పరమైన సేవలను అందిస్తూ.. డిపాజిట్ హోల్డర్లకు అధిక వడ్డీలను ఇస్తుంది.
బహుజనులకు విజ్ఞప్తి
మన బ్యాంకుల్ని మనం నిర్మించుకున్నపుడే బహుజనుల ఆర్థిక అభివృద్ధ జరుగుతుంది. బహుజన బ్యాంక్ నిర్మాణ క్రమంలో మీరు స్నేహ మాక్స్‌లో సభ్యులుగా చేరి, మీకు తోచిన విధంగా డిపాజిట్ చేసి అధిక వడ్డీని పొందుతూ మీ తోటి పేద బహుజనులకు సహరించండి.
స్నేహ పెన్షన్ స్కీమ్‌లో చేరండి
సంవత్సరానికి 11% వడ్డీ చొప్పున
ఒక లక్ష డిపాజిట్ పై రూ. 11,000/- పొందండి.
నెలవారి వడ్డీ కూడా పొందే సౌకర్యం.
మీ డిపాజిట్ 7 సం.లో రెట్టింపు
బహుజన బ్యాంకు నిర్మాణంలో భాగస్వామ్యంకై
రండి... కదలిరండి...!
జై ఫూలే జై భీమ్ జై బహుజన జై భారత్
Sn. డా॥ కె. శివ భాగ్యారావు బహుజన IRS - vrs
ఫౌండర్ & ఛైర్మన్
సంప్రదించండి
హైదరాబాద్ 7660027682 7842106355
పొన్నూరు 998991763
విజయవాడ 9000621111
తిరుపతి 94400 77239
విశాఖపట్నం 0891-2791205 7660027696

# ప్రజాపాలన

**సంపాదకీయం**

**మంగళవారం 12, జులై 2021**

## జల జగడాలతో నష్టం.. చర్చలే మార్గం..

పరీవాహక ప్రాంతాన్ని అనుసరించి కేటాయింపులు జరపాలని తెలంగాణ ప్రభుత్వం వాదిస్తోంది. అయితే గతంలో ట్రిబ్యునల్స్ చేసిన కేటాయింపులు, విభజన చట్టం, అంతర్జాతీయ ప్రమాణాలు వంటి అంశాలను పరిగణనలోకి తీసుకునే ఏ నిర్ణయమైనా పంపకాలైనా జరుగుతుంటాయన్న విషయాన్ని విస్మరించరాదు. ఏకపక్షంగా 50 శాతం వాటా ఇవ్వాల్సిందేనన్న వైఖరి తీసుకోవడం సమస్యకు పరిష్కారం కాబోదు. జల వివాదాల పేరుతో రెండు తెలుగు రాష్ట్రాల ప్రజల మధ్య ఉభయ పాలకులు ఉద్వేగాలను, విద్వేషాలను రెచ్చగొడుతున్నారు. మాటలు హద్దు మీరుతున్నాయి. పరుష పదజాలం వాడుతున్నారు. శత్రుదేశాలతో సరిహద్దుల్లో సైన్యాన్ని మోహరించినట్టుగా సాగర్, శ్రీశైలం, పులిచింతల ప్రాజెక్టుల వద్ద రెండు వైపులా పోలీసు బలగాలు మోహరించి యుద్ధ వాతావరణాన్ని తలపిస్తున్నారు. కృష్ణానదీ జల వివాదాలు ఆసరా చేసుకొని తమ రాజకీయ, స్వప్రయోజనాలకు వాడుకునే ప్రయత్నం ఇరు రాష్ట్రాల పాలకులు చేస్తున్నారు. పరిష్కారం చూపాల్సిన కేంద్ర సర్కార్ రొచ్చుగుంటలో చేపలు పట్టే పనిలో ఉంది. ఇరు రాష్ట్రాల్లోని బిజెపి నేతలు తలో వైఖరి తీసుకుని విద్వేష ప్రవచనాలతో రెచ్చగొడుతున్నారు. రాయలసీమ ఎత్తిపోతలతో ఆంధ్రా జల దోపిడీ చేస్తోందని తెలంగాణలో బండి సంజరు చెబుతుంటే, కృష్ణా జలాలను తెలంగాణ దొంగిలించుకుపోకుండా ఎ.పి సి.ఎం అడ్డుకోవాలని కర్నూలులో నిర్వహించిన సభలో బిజెపి నేతలు చెప్పారు. ఒకే పార్టీ వారు అక్కడో మాట...ఇక్కడ మరో మాట చెబుతున్నారు. ఇళ్లు తగలబడుతుంటే బొగ్గులేరుతున్న చందంగా తమ రాజకీయ ప్రయోజనాల కోసం వెంపర్లాడుతున్నారు. ప్రస్తుతం రెండు రాష్ట్రాల మధ్య జల జగడానికి రాయలసీమ ఎత్తిపోతల పథకం ఒక కారణమైతే, రెండవది రిజర్వాయర్లలో తగు నీటిమట్టం లేకుండానే తెలంగాణ ప్రభుత్వం జల విద్యుత్ కేంద్రాలలో నూటికి నూరుశాతం విద్యుత్ ఉత్పాదన చేపట్టడం. ఇది మొదట లేఖల యుద్ధంతో ప్రారంభమై మాటల యుద్ధానికి దారి తీసింది. రెండు రాష్ట్రాలు కయ్యం పెట్టుకుంటుంటే కేంద్రం చోద్యం చూస్తోంది. కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ, సెంట్రల్ వాటర్ కమిషన్, ఎపెక్స్ కమిటీ, కృష్ణా నది పరీవాహక మేనేజ్‌మెంట్ బోర్డు.. ఇన్ని వుండి కూడా సమస్య ఎందుకు పరిష్కారం కావడం లేదు? కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ విషయంలో ఎప్పటికప్పుడు అవకాశవాదంగా వ్యవహరిస్తున్నాయి. దీనివల్ల ఎవరికి అవకాశం ఉంటే వారు జలాలను తమ ఇష్టమొచ్చినట్లు వాడుకుపోవటానికి ఆస్కారం కలుగుతుంది. ఎవరి జల అవసరాలు వారికుంటాయి. అలాగని ట్రిబ్యునల్స్ ఇచ్చిన తీర్పులను ఉల్లంఘించి, హద్దు మీరి జలాలను అదనంగా వాడుకుంటున్నారు. ఉమ్మడి రాష్ట్రంలోనూ కృష్ణాజలాల వివాదం కొనసాగటం గమనార్హం. కృష్ణానది పుట్టిన మహారాష్ట్ర, ఆ తర్వాత పరీవాహక ప్రాంతమైన కర్నాటక, చివరి రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాలకు మధ్య 1960వ దశకంలో జలవివాదాలు రగులుకున్నాయి. దాన్ని పరిష్కరించడం కోసం కేంద్ర ప్రభుత్వం ఆర్‌ఎస్ బచావత్ ట్రిబ్యునల్‌ను నియమించింది. ట్రిబ్యునల్ అంతకుముందు కృష్ణానది పరీవాహక ప్రాంతాన్ని, నదిలో వంద సంవత్సరాల జల ప్రవాహం, పరిమాణాన్ని పరిగణలోకి తీసుకొని, వివిధ దేశాలలో నీటి పంపకాల విషయంలో అనుసరించే ప్రాతిపదికలను పరిశీలించి చివరకు మూడు రాష్ట్రాల వాటాలను తేల్చింది. ఆర్.ఎస్ బచావత్ ప్రముఖ ఇంజనీర్ కావడంతో ఆయన అనేక అంశాలను దూరదృష్టితో పరిశీలించి ఒక నిర్ణయానికి వచ్చారు. 75 శాతం డిపెండబులిటీ ఆధారంగా నికర జలాలను తేల్చారు. ఇందులో మిగులు జలాలు కూడా ఎవరు ఎలా వాడుకోవాలి అన్నదానిపై కూడా పరిష్కారం చూపారు. బచావత్ ట్రిబ్యునల్ కృష్ణానదిలో 2060 టిఎంసీలు నికరజలాలుగా నిర్ణయించింది. మహారాష్ట్ర కు 560 టిఎంసిలు, కర్నాటక కు700 టిఎంసిలు, ఆంధ్రప్రదేశ్ కు 811 టిఎంసిలు కేటాయిస్తూ 1973 సంవత్సరంలో తీర్పునిచ్చింది. ఆ తీర్పు గడువు 2000 జూన్ 30తో ముగిసింది. బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్‌ను కేంద్ర ప్రభుత్వం 2004లో ఏర్పాటు చేసింది. కృష్ణానదీ జలాలను 65 శాతం డిపెండబులిటీపై 2060 టిఎంసిగా ఉన్న నికర జలాలను బ్రిజేష్ కమిటీ 2578 టిఎంసి లుగా గుర్తించింది. కర్ణాటకకు 700o21Γ911 టిఎంసిలు, మహారాష్ట్రకు 560o106Γ666 టిఎంసిలు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు 811o190Γ1001 టిఎంసిలు కేటాయించింది. బచావత్ ట్రిబ్యునల్ కేటాయించిన నికర జలాలు 811 టిఎంసిలలో విభజనానంతరం 512 ఆంధ్రప్రదేశ్‌కు, 299 టిఎంసిలు తెలంగాణకు కేటాయించబడినాయి. బ్రిజేష్ ట్రిబ్యునల్ అదనంగా కేటాయించిన 190 టిఎంసిలతో సహా ఉభయ రాష్ట్రాలకు కేటాయించిన మొత్తం కృష్ణా జలాల్లో చెరి నగం పంచుకోవాలన్నది తెలంగాణ ప్రభుత్వ వాదన. దీనిపై కేంద్ర ప్రభుత్వానికి, కేంద్ర జల శక్తి మంత్రిత్వ శాఖకు, కృష్ణా రివర్ మేనేజ్‌మెంట్ బోర్డ్‌కు తన వాదనలను వినిపిస్తున్నది. గత సంవత్సరం పోతిరెడ్డిపాడు ఎగువన సిద్ధేశ్వరం వద్ద కేంద్రం నుండి అనుమతులు లేకుండానే రాయలసీమ ఎత్తిపోతల పథకానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిధులు కేటాయించి, పథకాన్ని వేగంగా పూర్తి చేయాలని నిర్ణయించింది. రాయలసీమ ఎత్తిపోతల పథకం ద్వారా మరో నాలుగు టిఎంసిల నీటిని తెలుగుగంగ కాల్వకు లింక్ చేయడం ద్వారా రోజుకు ఎనిమిది టిఎంసిల నీటిని అంటే 80 వేల క్యూసెక్కులు నీటిని తోడుకుపోవచ్చు. ఎటువంటి అనుమతులు లేకుండా కేంద్ర ప్రభుత్వ జలసంఘం దృష్టికి తీసుకుపోకుండా, నీటి కేటాయింపులు లేకుండా రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని చేపట్టడం పట్ల తెలంగాణ ప్రభుత్వం తీవ్ర అభ్యంతరాన్ని వ్యక్తం చేసింది. వెంటనే నిలుపుదల చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరింది. రాయలసీమ పథకాల ద్వారా వరద సమయంలో రోజుకు 80 వేల క్యూసెక్కులకు పైగా నీటిని తరలిస్తే నాగార్జునసాగర్‌కు, కృష్ణానదిపై నిర్మిస్తున్న పాలమూరు రంగారెడ్డి మొదలగు పథకాలకు నీళ్లు మిగలవని తెలంగాణ ప్రభుత్వం వాదన. అనుమతి లేకుండా ఆంధ్రప్రదేశ్ చేపట్టిన ప్రాజెక్టులను నిలపాలని కేంద్రం వద్ద వాదిస్తున్నది. రాయలసీమ పథకంపై పర్యావరణ అనుమతులు లేవని, ఎన్‌జిటి ఇచ్చిన స్టే ఆదేశాలను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తిరస్కరిస్తూ ఉండటాన్ని గుర్తుచేసింది. కృష్ణా రివర్ బోర్డు కూడా రాయలసీమ పథకాన్ని పరిశీలించిన తర్వాత సమావేశం ఏర్పాటు చేసి తమ నిర్ణయాన్ని వివరిస్తామని అంటున్నది. మరోవైపు తెలంగాణ ప్రభుత్వం కూడా జూరాల ఎగువన ప్రాజెక్టు నిర్మాణానికి నిర్ణయం తీసుకున్నది. అనుమతి లేని ప్రాజెక్టులు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆపకపోతే తాము కూడా తమ ప్రాంతంలో కృష్ణానదిపై ప్రాజెక్ట్‌లు కట్టుకొని నీటిని వినియోగించుకుంటామని తెలంగాణ సర్కారు అంటున్నది. కృష్ణా పరీవాహక ప్రాంతంలో 68 శాతంకు పైగా తెలంగాణలో, 32 శాతం ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నందున 548 టిఎంసిలు తమకు దక్కాలని తెలంగాణ ప్రభుత్వం అంటున్నది. అందుకు బదులుగా కేవలం 299 టీఎంసీలు మాత్రవే కేటాయించబడినాయని, 32 శాతం మాత్రమే ఉన్న ఆంధ్రప్రదేశ్ 512 టిఎంసిలు ఎలా పొందుతున్నదని ప్రశ్నిస్తోంది తెలంగాణ ప్రభుత్వం.

పరీవాహక ప్రాంతాన్ని అనుసరించి కేటాయింపులు జరపాలని వాదిస్తోంది. అయితే గతంలో ట్రిబ్యునల్స్ చేసిన కేటాయింపులు, విభజన చట్టం, అంతర్జాతీయ ప్రమాణాలు వంటి అంశాలను పరిగణనలోకి తీసుకునే ఏ నిర్ణయమైనా పంపకాలైనా జరుగుతుంటాయన్న విషయాన్ని విస్మరించరాదు. ఏకపక్షంగా 50 శాతం వాటా ఇవ్వాల్సిందేనన్న వైఖరి తీసుకోవడం సమస్యకు పరిష్కారం కాబోదు. కాగా ప్రాజెక్టులు నిండక ముందే, శ్రీశైలంలో జలాలు కనీసం 834 అడుగులకు చేరక ముందే తెలంగాణ విద్యుత్తును ఉత్పత్తి చేసి రోజుకు 30 వేల క్యూసెక్కుల వాడుకుంటోందని, ఇది అక్రమమని ఆంధ్రప్రదేశ్ వాదన. నాగార్జునసాగర్, పులిచింతల ప్రాజెక్టులలోనూ తెలంగాణ సర్కారు జలవిద్యుదుత్పత్తి చేసి దిగువకు నీరు వదుల్తోంది. తెలంగాణ విద్యుత్ ఉత్పాదన చేయడం వల్ల రోజుకు ఎనిమిది వేల క్యూసెక్కులకు పైగా నీళ్లు ప్రకాశం బ్యారేజీ ద్వారా సముద్రంలో వృధాగా పోతున్నాయని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కేంద్రానికి విన్నవించుకుంది. కృష్ణా పరీవాహక ప్రాంతంలో తెలంగాణ ప్రభుత్వం కేంద్ర అనుమతులు లేకుండా అనేక ఎత్తిపోతల పథకాలను చేపట్టిందని ఎ.పి ప్రభుత్వం ఫిర్యాదు చేస్తోంది. తమకు కేటాయించిన జలాల నుండే తమ అవసరాలకనుగుణంగా వాడుకుంటున్నామని కేసీఆర్ అంటున్నారు. ఫలితంగా రెండు రాష్ట్రాల మధ్య ప్రాజెక్టుల వద్ద ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ విధంగా రెండు రాష్ట్రాల మధ్య నీటి వాడకం విషయంలో వివాదాలు ముదురుతున్నాయి. ఈ అంశాలపై చర్చించి, నిర్ణయాలు చేయడానికి జులై 9న జరగాల్సిన కృష్ణా రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు సమావేశాన్ని జులై 20 తరువాత జరపాలని తెలంగాణ సర్కారు కోరగా ముందుగా అనుకున్న రోజునే జరపాలని ఎ.పి ప్రభుత్వం కోరింది. అయితే, కేంద్ర జలశక్తి శాఖ సమావేశాన్ని తిరిగి ఏ తేదీన జరుపుతామన్నదీ చెప్పకుండానే వాయిదా వేసింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కేటాయింపులు లేని జలాలను రాయలసీమకు తరలించుకుపోతున్నదనీ, దాదాపు 450 టిఎంసీలు నిల్వ చేసుకునే 32 రిజర్వాయర్లను తెలుగుగంగ పథకం కింద ఏర్పాటు చేసుకున్నదనీ, దాదాపు 150 టిఎంసీలకు పైగా అక్రమంగా నీటిని వాడుకుంటున్నదనేది తెలంగాణ విమర్శ. కాని, తెలంగాణ ప్రభుత్వం మాత్రం కృష్ణానదీ పరీవాహక ప్రాంతంలోని ప్రాజెక్టులు పూర్తి చేయడంలో అలసత్వం ప్రదర్శిస్తోంది. 2005లో ప్రారంభించిన ఎస్‌ఎల్‌బిసి సొరంగ మార్గం పథకం పది కిలోమీటర్ల దూరంలో ఆగిపోయింది. తెలంగాణ వచ్చి ఏడేళ్లు అయినా ఈనాటికీ పూర్తి చేయలేదు. అదేవిధంగా పాలమూరు రంగారెడ్డి, డిండి, ఉల్పర, ఉదయ సముద్రం లాంటి లక్షల ఎకరాలకు గ్రావిటీ, ఎత్తిపోతల ద్వారా సాగునీరు అందించే అనేక పథకాలు నేటికీ పెండింగ్‌లో పడిపోయాయి. ఉమ్మడి రాష్ట్రంలో నిర్మాణం ప్రారంభమైన హంద్రీ నీవా, గాలేరు నగరి సుజల స్రవంతి, వెలుగొండ తదితర ప్రాజెక్టుల నిర్మాణమూ నత్తనడకనే సాగుతున్నాయి. ఇప్పటికైనా ఉభయ రాష్ట్రాలలో దీర్ఘ కాలంగా కరువు బారిన పడుతున్న ప్రాంతాల్లోని పెండింగ్ ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేయాలి. బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ కేటాయించిన నీటిని పూర్తిగా ఉపయోగించుకోవాలి. ఆ దిశగా ఉభయ తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు కార్యాచరణకు పూనుకోవాలి. కేంద్ర ప్రభుత్వం, జలశక్తి మంత్రిత్వ శాఖ, కేంద్ర జల సంఘం, కృష్ణా రివర్ మేనేజ్‌మెంట్ బోర్డులు ఇరు రాష్ట్రాల మధ్య నీటి కేటాయింపులను జరిపి, శాస్త్రీయమైన నిర్వహణా విధానాల్ని నిర్ణయించినప్పుడే ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుంది. ఈ జల వివాదం మరింత జటిలం కాకుండా కేంద్ర ప్రభుత్వం తక్షణమే చొరవ తీసుకొని పరిష్కరించాలి. అందుకు రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులు కూడా సహకరించాలి. ఉభయ రాష్ట్రాలలోని రాజకీయ పార్టీలు, సంఘాలు, సంస్థల సహకారం తీసుకొని, ప్రజాభిప్రాయాన్ని కూడగట్టాలి. ఇందులో ఎవరు నెగ్గారు! ఎవరు తగ్గారు! అన్నది ముఖ్యం కాదు. తెలుగు ప్రజల శ్రేయస్సు, రెండు రాష్ట్రాల ప్రయోజనాలు దృష్టిలో పెట్టుకొని శాంతియుతంగా చర్చల ద్వారా పరిష్కారం చేసుకోవడమే సరైన మార్గం.

## నువ్వొస్తావనుకున్నాం

లోపల రంగులను బయటబెట్టి
బూజు పట్టిన మెదళ్ళకు
సానపెట్టడానికి

ఊసరవెల్లుల రాజ్యంలో
ప్రశ్నలనే ఆయుధంగా చేసుకుని
కొత్త ప్రశ్నలకు సమాధనమవ్వడానికి

విమర్శ ప్రతి విమర్శలో
నీవు ఎంత మందికి కంటగింపుయినా
కత్తిలాంటి రాతలతో మారుస్తావని

పుట్టిన దగ్గర నుంచి ఎన్నో అవమానాలు భరిస్తూ
ఇంత స్థాయికి వచ్చిననీకు మాత్రమే తెలుసు
నీతి నిజాయితీ నీతో పోటీపడి ఓడిపోయాయి
కాలం మరల నిన్ను కంటుందని

కత్తి మహేష్
నువ్వొక ప్రశ్నల మాట
నువ్వొక రాతల తూట
నువ్వొక తాత్విక బాట

నువ్వులేవని , నువ్వు రావని
నవ్వే వాళ్ళకు , నువ్వు ఒక ముళ్ళ జ్ఞాపకం
అందుకే మరల మరల
ప్రశ్నలతో మొలకెత్తుతుంటావు.

( మిత్రుడు మేధావి ' కత్తి మహేష్ 'కు కన్నీటి నివాళులు )

**తంగిరాల. సోని**
**96 766 09 234**

## పెరుగుతున్న ఆకలి సమస్య

కరోనా నేపథ్యంలో అనేక రంగాలు నష్టాల్లోకి పోయాయి. చాలా మంది ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కోల్పోయారు. దీంతో ప్రపంచవ్యాప్తంగా 15.5 కోట్లమంది తీవ్రమైన ఆకలి సమస్యల్లో చిక్కుకున్నారని ఇటీవలి కాలంలో 'ఆక్స్‌ఫామ్' విడుదల చేసిన నివేదిక ద్వారా పేర్కొంది. ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న పేదరికం, ఆకలి చావులపై ఈ సంస్థ "ద హంగర్ వైరస్ మల్టీప్లైస్" పేరుతో నివేదిక రూపొందించింది. దాదాపు ఏడాదిన్నర కాలంగా ప్రపంచాన్ని కరోనా వైరస్ పట్టి పీడిస్తోందని, దీనివల్ల కరోనాను మించిన అత్యంత ప్రమాదకరమైన సమస్యగా 'ఆకలి' సమస్య తయారవుతోందని, కరోనా, ఆర్థిక సంక్షోభం, అంతర్గత యుద్ధాలు ఇవన్నీ ఆకలి చావులు పెరగడానికి దారితీశాయని పేదరిక నిర్మూలన కోసం పనిచేస్తున్న 'ఆక్స్‌ఫామ్' సంస్థ తన నివేదికలో వెల్లడించింది. ప్రస్తుతం 15.5 కోట్ల మంది అత్యంత దారుణమైన ఆహార సంక్షోభ పరిస్థితుల్లో జీవిస్తున్నారని ఆక్స్‌ఫామ్ తెలిపింది. గతేడాదితో పోలిస్తే ఈ సంఖ్య దాదాపు 2 కోట్లు పెరిగిందని హెచ్చరించింది. ఇందులో మూడింట రెండొంతుల మంది తమ దేశాల్లో నెలకొన్న అంతర్గత సైనిక ఘర్షణల కారణంగా ఆకలితో అలమటిస్తున్నారని నివేదిక తెలిపింది. ఈ నివేదికలో ప్రతి నిమిషానికి 11 ఆకలి చావులు నమోదవుతున్నాయని, అయినా అనేక దేశాల్లో యుద్ధాలు, అంతర్యుద్ధాల కోసం పాలకులు భారీ మొత్తంలో నిధులు ఖర్చు చేస్తున్నారని తెలిపింది. కరోనా సంక్షోభ సమయంలో ప్రపంచవ్యాప్తంగా మిలిటరీ ఖర్చు 51 బిలియన్ డాలర్లు (సుమారుగా రూ.3.8లక్షల కోట్లు) పెరిగిందని నివేదిక తెలిపింది. ప్రపంచవ్యాప్తంగా కరోనా మహమ్మారి కంటే కరువు పరిస్థితులు మరింత తీవ్రంగా ఉన్నాయని, కోవిడ్ కారణంగా ప్రతి నిమిషానికి ఏడుగురు మరణిస్తుంటే, ఆకలి వల్ల ప్రతి నిమిషానికి 11మంది మరణిస్తున్నారని పేర్కొంది. కరువు, ఆహార అభద్రత ఎదుర్కొంటున్న వారి సంఖ్య గత ఏడాదితో పోలిస్తే ఆరు రెట్లు పెరిగిందని పేర్కొంది. కొన్ని దేశాల్లో అంతర్గత యుద్ధాలు అక్కడి ప్రజలకు శాపంగా మారుతున్నాయని తెలిపింది. మహమ్మారి పరిస్థితులు ఉన్నప్పటికీ ప్రపంచవ్యాప్తంగా మిలిటరీ ఖర్చు 51 బిలియన్ డాలర్లు (సుమారుగా రూ.3.80 లక్షల కోట్లు) పెరిగింది. ఆహార కొరత, పేదరిక నిర్మూలన ఆపేందుకు ఐక్యరాజ్యసమితి ఖర్చు చేయాలనుకున్న దానికంటే ఇది ఆరు రెట్లు ఎక్కువని ఆక్స్‌ఫామ్ తెలిపింది. ఆఫ్ఘనిస్తాన్, ఇథియోపియా, దక్షిణ సూడాన్, సిరియా, యెమెన్ తదితర దేశాల్లో ఆకలి చావులు ఎక్కువగా ఉంటున్నాయని నివేదిక తెలిపింది. కొన్ని దేశాల్లో ఆకలిని కూడా ఒక ఆయుధంగా ఉపయోగిస్తున్నారని పేర్కొంది. ప్రపంచ దేశాల ప్రభుత్వాలన్నీ ఈ అంతర్గత యుద్ధాలను ఆపాలని, అప్పుడే ఆకలి చావులను అరికట్టగలమని ఆక్స్‌ఫామ్ అభ్యర్థిస్తోంది. గ్లోబల్ వార్మింగ్, ఆర్థికమాంద్యం పరిస్థితుల కారణంగా గత దశాబ్దకాలంలో ఆహార పదార్థాల ధరలు 40శాతం వరకు పెరిగాయి. ఇది కూడా అనేకమంది ఆకలి సమస్యలకు ఓ కారణమవుతోందని నివేదిక తెలిపింది. కరోనా, లాక్‌డౌన్‌లు, ఆర్థిక సంక్షోభానికి యుద్ధవాతావరణం తోడు కావడంతో సుమారు 5.2లక్షల మంది ఆకలి చావులకు గురయ్యారు. చాలా దేశాలు తమ ఆర్మీ, ఎయిర్‌ఫోర్స్, నేవీ బలగాల పటిష్టత కోసం భారీగా ఖర్చు చేశాయి. ఇటు భారతదేశంలో డిజిల్, పెట్రోల్ ధరలు రోజురోజుకీ పెరుగుతున్నాయి. వంట గ్యాస్ ధరలు పెరుగుతున్నాయి. నిరుద్యోగ సమస్య దేశంలో ఎన్నడూ లేని విధంగా 26 శాతానికి పెరిగింది. ఆహార ధాన్యాలను కొనలేని పరిస్థితి ఏర్పడింది, వంట నూనెల ధరలు పెరిగాయి. రైతులు వాడే రసాయన ఎరువులు, మందులు, వ్యవసాయ పనిముట్ల ధరలు, రైల్వే చార్జీలు, ప్లాట్ ఫాం టికెట్ ధరలు, కరోన మందులు ఇలా అన్నింటి ధరలను పెంచుతూ సామాన్యుల బతుకు భారమయ్యేలా ప్రభుత్వాలు వ్యవహరిస్తున్నాయి. దేశంలో ఉద్యోగాలు లేక కోట్ల మంది నిరుద్యోగులు తమ జీవితాన్ని కొనసాగిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు నగదు రూపంలో ప్రయోజనం కల్గించే విధంగా అనేక సంక్షేమ కార్యక్రమాలను రూపొందించి విజయవంతంగా అమలు చేస్తున్నారు. ఇదే తరుణంలో ప్రజలు సుస్థిర అభివృద్ధి సాధించడానికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని నిరుద్యోగులు రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన జాబ్ క్యాలెండర్ పై నిరసన వ్యక్తం చేస్తూ రోడ్డెక్కారు. రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులు, విద్యార్థి సంఘాలు, నిరుద్యోగులు ఆందోళన బాట పట్టారు. రోడ్లపై మానవహారాలు కట్టి పలు చోట్ల కలెక్టరేట్లు ముట్టడించారు. తక్షణమే ఉద్యోగ ఖాళీలను భర్తీ చేయాలని డిమాండ్ చేస్తున్నారు. వెంటనే డీఎస్సీ నోటిఫికేషన్ ఇవ్వాలని, పోలీసు ఉద్యోగాలను భర్తీ చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రస్తుతం వెలువరించిన జాబ్ క్యాలెండర్ తో ఏమాత్రం లాభం లేదని, ప్రభుత్వ శాఖల్లోని ఖాళీలను భర్తీ చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వం గతంలో గ్రామ, వార్డు సచివాలయాల్లో లక్షలాది ఉద్యోగాలు సృష్టించి ఉద్యోగ అవకాశాలు కల్పించింది. ప్రస్తుతం వెలువరించిన జాబ్ క్యాలెండర్ పట్ల అసంతృప్తి వ్యక్తం చేస్తున్న నిరుద్యోగులను దృష్టిలో ఉంచుకుని రాష్ట్రంలో అన్ని ప్రభుత్వ శాఖల్లోని ఖాళీ వివరాలను సేకరించి వాటిని భర్తీ చేయడానికి కృషిచేయాలి. తద్వారా నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించినట్లవుతుంది. కరోనా నేపథ్యంలో దేశవ్యాప్తంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న వలస కార్మికుల ఆహారభద్రతకు భారతదేశంలో అమలు చేస్తున్న వన్ నేషన్ వన్ రేషన్ పథకం ఎంతో ఉపయోగపడుతున్నది. జాతీయ ఆహార భద్రతా చట్టం కింద లబ్దిదారులైన వారందరికీ దీని వల్ల ఎంతో లబ్ది కలుగుతుంది. దీని ద్వారా జాతీయ ఆహార భద్రతా చట్టం కింద ప్రస్తుతం 32 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో 69 కోట్ల మంది లబ్దిదారులకు దీని వల్ల లబ్ది చేకూరుతున్నది. ప్రభుత్వాలు ప్రజలకు ఆహార భద్రతా కల్పిస్తూనే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉంది. తద్వారా ఆకలి చావులు, ఆకలి సమస్యలను నివారించడానికి వీలవుతుంది.

**- వాసిలి సురేష్**
**9494615360**

# కేంద్ర మంత్రివర్గంలో అన్ని వర్గాలకు సముచిత స్థానం



బాలాపూర్: (ప్రతినిధి) ప్రజాపాలన న్యూస్: తెలంగాణ రాష్ట్రానికి చెందిన జి. కిషన్ రెడ్డికి కేబినెట్ పదోన్నతి ఇచ్చిన ప్రధాని మంత్రి నరేంద్ర మోడీకి తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ అభినందనలు తెలుపుతూ, మీర్ పేట్ ఓబీసీ మోర్చా అధ్యక్షులు రమేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో జిల్లెలగూడ చౌరస్తా వివేకానంద విగ్రహం వద్ద ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం శనివారం నాడు చేసే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జి అందెల శ్రీరాములు యాదవ్ పాల్గొని, ఈ సందర్భంగా శ్రీ రాములు యాదవ్ మాట్లాడుతూ..... కేంద్ర మంత్రివర్గంలో బీసీ, ఎస్సీ, ఎస్టీలకు పెద్దపీట వేశారని కొనియాడారు. అన్నివర్గాలకు సముచిత ప్రాధాన్యం ఇచ్చి దేశప్రజలను గౌరవించారని అందెల అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలకు, అన్ని వర్గాలకు ఇచ్చిన హామీలను సీఎం కేసీఆర్ వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. కేంద్రమంత్రిగా జీ.కిషన్ రెడ్డికి పదోన్నతి కల్పించి తెలంగాణ ప్రజలను ప్రధాని మంత్రి నరేంద్రమోడీ, అమిత్ షా, జాతీయ అధ్యక్షులు నడ్డా వారికి అభినందనలు గుర్తుచేశారు. కిషన్ రెడ్డి హయాంలో తెలుగు రాష్ట్రాల్లో సాంస్కృతిక, పర్యాటక శాఖలను అభివృద్ధి జరుగుతుందని, ఆశాభావం వ్యక్తంచేశారు. బీసీ కమిషన్ సభ్యులుగా తల్లోజు ఆచారికి కేంద్రం అవకాశం ఇచ్చి బీసీలను గౌరవిస్తే... రాష్ట్రంలో మాత్రం సీఎం కేసీఆర్ ఆయా వర్గాలను విస్మరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను దారి మళ్లిస్తున్నారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో ప్రధాని మంత్రి నరేంద్రమోడీ చిత్రపటానికి క్షీరాభిషేకం మీర్ పేట కార్పొరేషన్ అధ్యక్షులు పెండ్యాల నరసింహ్మా, ఫ్లోర్ లీడర్ కీసర గోవర్ధన్ రెడ్డి, బీజేపీ కార్పొరేషన్ ప్రధాన కార్యదర్శులు గాజుల మధు, కే సోమేశ్వర్, కార్పొరేటర్లు భిక్షపతి చారి, మద్ది రాజశేఖర్ రెడ్డి, భీమ్ రాజు, కీసర హరినాథ్ రెడ్డి, చవ్వ శ్రవణ్, పద్మ నరసింహ్మా యాదవ్, మీర్ పేట్ మహిళా మోర్చా అధ్యక్షురాలు లీలా రవి నాయక్, సీనియర్ నాయకులు శూల ప్రభాకర్, గడ్డం జగన్, నాగరాజు, యాదగిరి యాదవ్, సిద్దిపేట ప్రభాకర్ రెడ్డి, ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకులు రాజశేఖర్, తిరుపతిరెడ్డి, గోపీనాథ్ స్వామి, మహిళా నాయకురాలు రజని, సుధాకర్, రఘుమారెడ్డి, స్వామి సహా బీజేపీ నాయకులు, బీజేవైఎం నాయకులు అందరూ కలిసి పాలాభిషేకం చేశారు.

## పీర్జాదిగూడ కార్పొరేషన్లో పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొన్న మంత్రి మల్లారెడ్డి



మేడిపల్లి, జూలై 11 (ప్రజాపాలన ప్రతినిధి) పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పలు అభివృద్ధి కార్యక్రమాలలో మేయర్ జక్క వెంకట్ రెడ్డి, డిప్యూటీ మేయర్ కుర్ర శివ కుమార్ గౌడ్, కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, నాయకులతో కలిసి కార్మికశాఖ మంత్రివర్యులు చామకూర మల్లారెడ్డి పాల్గొన్నారు. ఈ మేరకు హరితహారం కార్యక్రమంలో భాగంగా 1వ డివిజన్ ప్రగతి నగర్ కాలనీలో మేయర్ జక్క వెంకట్ రెడ్డితో కలిసి మంత్రి మొక్కలు నాటారు. అనంతరం రూ22.50లక్షల అంచనా వ్యయంతో కూడిన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు మంత్రి మల్లారెడ్డి శంకుస్థాపన చేశారు. 6వ డివిజన్ రాయాంచ కాలనీలో స్థానిక ప్రజల భాగస్వామ్యంతో ఏర్పాటు చెసిన సీసీ కెమెరాలు మంత్రి ప్రారంభించారు. 17వ డివిజన్ పరిధిలో కాలనీ వాసుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక్ నగర్ కాలనీ కమాన్ మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మల్లారెడ్డి గారు మాట్లాడుతూ హరితహారం కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికి 6మొక్కలు అందిస్తున్నారని వాటిని సంరక్షించే బాధ్యత ప్రతి ఒక్కరూ స్వీకరించాలన్నారు. అదేవిదంగా హరిత పీర్జాదిగూడ నిర్మాణంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలన్నారు. పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ప్రజల భద్రత, నేరాల నిర్మూలన కోసం 100% సీసీ కెమెరా ఏర్పాటుకు కంకణ బద్దులై తీసుకుంటున్న చర్యలపై మేయర్ జక్క వెంకట్ రెడ్డికి, పాలక మండలికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కె.సుభాష్ నాయక్, కొల్తూరు మహేష్, బచ్చ రాజు, కౌడే పోచయ్య, ఎన్. మధుసూదన్ రెడ్డి, ఎంపల్ల అనంత్ రెడ్డి, నాయకులు దర్గ దయాకర్ రెడ్డి, పప్పుల అంజిరెడ్డి, కుర్ర శ్రీకాంత్ గౌడ్, అలువాల దేవేందర్ గౌడ్, వీరమల్ల సత్యనారాయణ, ఏనుగు మనోరంజన్ రెడ్డి, కె. నిర్మల, శ్రీనివాస్ గౌడ్, కాలనీ వాసులు, డివిజన్ నాయకులు, మహిళలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## టీపీసీసీ అధ్యక్షుడికి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ఖుతుబొద్దిన్ పాషా



మెట్ పల్లి, జూలై 11 (ప్రజాపాలన ప్రతినిధి) : తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన ఎనుముల రేవంత్ రెడ్డి, ప్రచార కమిటీ చైర్మన్ మధు యాష్కీ గౌడ్ లను శనివారం కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు మహ్మద్ ఖుతుబొద్దిన్ పాషా హైదరాబాద్ లోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. పట్టణంలో పార్టీ బలోపేతం కోసం తీసుకోవలసిన చర్యల గురించి వివరించారు. పట్టణానికి రావలసిందిగా కోరగా రేవంత్ రెడ్డి, మధు యాష్కీ గౌడ్ లు సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఆయన వెంట పలువురు కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.

## వైద్య శిబిరం, ర్యాలీ




మధిర జులై 11, ప్రజాపాలన ప్రతినిధి: ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా సి హెచ్ సి మధిర పిహెచ్సి దెందుకూరు పి హెచ్ సి మాటూరు పేట వైద్యులు డాక్టర్ అనిల్ కుమార్ డాక్టర్ పుష్పలత డాక్టర్ వెంకటేష్ గారి ఆధ్వర్యంలో ప్రభుత్వ హాస్పిటల్ మధిర నందు వైద్య సిబ్బంది ర్యాలీ నిర్వహించినారు ఈ సందర్భంగా వైద్య అధికారులు మాట్లాడుతూ జనాభా స్థిరీకరణ కోసం ప్రజలు సాధారణ కుటుంబ నియంత్రణ పద్ధతులను ఉపయోగించాలని పిల్లల మధ్య గ్యాప్ ఎక్కువగా ఉండాలని దానికి సంబంధించిన సలహాలు వైద్యుల వైద్య సిబ్బంది సలహాలు పొందవలెనని తెలియ పరచినారు ఈ కార్యక్రమంలో ఆరోగ్య పర్యవేక్షకుడు లంక కొండయ్య భాస్కర్ రావు వైద్య సిబ్బంది పాల్గొన్నారు

## ప్రతి ఆదివారం.... ప్రజా సమస్యల పరిష్కారం



బాలాపూర్: (ప్రతినిధి) ప్రజాపాలన: కాలనీల సమస్యలను త్వరలో పరిష్కారం అవుతాయని హామీ ఇచ్చిన స్థానిక కార్పొరేటర్. మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 37 డివిజన్ కార్పొరేటర్ మోడల బాలకృష్ణ ఆధ్వర్యంలో ప్రతి ఆదివారం ప్రజా సమస్యల పరిష్కారం లో భాగంగా శివాజీనగర్ కాలనీలో ఉన్న పెద్ద మనుషులు కాలని అధ్యక్షులు తో పాటు కలిసి మోడల బాలకృష్ణ పాదయాత్ర కొనసాగించారు. ఈ కార్యక్రమంలో కాలనీ అసోసియేషన్ సభ్యులు కాలనీ పెద్దలు పెద్దఎత్తున అక్కడ ఉన్నటువంటి సమస్యలు వివరించారు. ఎలక్ట్రిసిటీ పోల్స్, చిన్న చిన్న సిసి రోడ్లు, డ్రైనేజీ సమస్య, త్రాగునీటి సమస్య, తీవ్రంగా ఉందని కాలనీవాసులు కార్పొరేటర్ దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం స్థానిక కార్పొరేటర్ మాట్లాడుతూ...... వీటిని వెంటనే ఒక నెల లోపల పరిష్కరిస్తానని కార్పొరేటర్ హామీ ఇచ్చారు. ఈ సమస్యలన్నీ కార్పొరేషన్ అధికారులతో వెల్లడించారు. వెంటనే స్పందించి అధికారులతో మాట్లాడిన తర్వాత కాలనీ పెద్దలకు ఒక నెల లోపల మీరు చెప్పినటువంటి సమస్యలన్ని తీరుస్తానని చెప్పడంతో, కాలనీ వాసులందరూ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శివాజీ నగర్ కాలనీ అధ్యక్షులు శ్యామ్, కాలనీ సభ్యులు నాగరాజు, శ్రీనివాస్, ఇతర సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## హరితహారం భాగంగా మొక్కలు నాటాలని పిలుపునిచ్చిన కార్పొరేటర్



బాలాపూర్: (ప్రతినిధి) ప్రజా పాలన : పర్యావరణ పరిరక్షణకై ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని పిలుపునిచ్చాన స్థానిక కార్పొరేటర్ జేనిగ పద్మ ఐలయ్య యాదవ్. మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 2వ డివిజన్ కార్పొరేటర్ జెనిగ పద్మ ఐలయ్య యాదవ్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు చేసిన హరితహారం భాగంగా మొక్కలు నాటే ఆదివారం నాడు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ......పర్యావరణ పరిరక్షణకై ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలి, అని పిలుపునిచ్చి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో రంగా రెడ్డి జిల్లా బిజెపి ఎగ్జిక్యూటివ్ సభ్యుడు, కార్పొరేషన్ కార్పొరేటర్ భర్త జేనిగ ఐలయ్య యాదవ్, కె ఎన్ ఆర్, పి పి ఆర్ అపార్ట్మెంట్ సభ్యులు, రామిడి శ్రీకాంత్ రెడ్డి,అరుణ్ సింగ్, రాజేష్, మున్సిపల్ విభాగం,ఎస్ఎస్ఆర్ కాలనీ సభ్యులు,మహిళా తదితరులు పాల్గొన్నారు.

## పలు డివిజన్లలో ముమ్మరంగా హరితహారం



బాలాపూర్: (ప్రతినిధి) ప్రజా పాలన : అనంతరం పేద బ్రాహ్మణులకు నిత్యావసర సరుకులు, మొక్కలు పెంచడమే బాధ్యతగా భావించాలని కార్పొరేషన్ మేయర్ పేర్కొన్నారు. బడంగ్ పేట్ కార్పొరేషన్ పరిధిలోని బాలాపూర్, వెంకట పూర్, మల్లాపూర్ గ్రామాలకు సంబంధించిన 17వ, 16వ,13వ,14 వ, 15 వ, 18వ డివిజన్ లలో పట్టణ ప్రగతి, హరితహారం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. స్థానిక కార్పొరేటర్ల తో కలిసి కార్పొరేషన్ అధికారులు, డిప్యూటీ మేయర్ ఇబ్రమ్ శేఖర్, మేయర్ చిగురింత పారిజాత నరసింహారెడ్డి వాళ్ళందరూ కలిసి మొక్కలు నాటారు. అనంతరం బడంగ్ పేట్ లోని మంత్రి పర్యటనలో పాల్గొని మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి. పేద బ్రాహ్మణులకు నిత్యావసర సరుకుల పంపిణీలో మంత్రి సబితా ఇంద్రారెడ్డి చేతుల మీదగా అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..... ఇంటింటికి ఆరు మొక్కలను పంపిణి చేయాలని సిబ్బందికి సూచించారు. వార్డు కమిటీలను పటిష్టం చేయాలని ఆమె అన్నారు. మొక్కలను పెంచడమే కాక వాటి సంరక్షణ బాధ్యతను ప్రతి ఒక్క పౌరుడు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఇబ్రమ్ శేఖర్, కమిషనర్ కృష్ణ మోహన్ రెడ్డి, డీఈఈ అశోక్ రెడ్డి, కార్పొరేటర్లు వంగేటి ప్రభాకర్ రెడ్డి, ఎర్ర మహేశ్వరి జైహింద్, జెనిగే భారతమ్మ కోమరయ్య యాదవ్, బాలు నాయక్, బండారి మనోహర్, కో ఆప్షన్ సభ్యుడు రఘునందన చారి, ఏఈఈ బిక్కు నాయక్, నాయకులు బొర్ర జగన్ రెడ్డి, బ్రాహ్మణ సంఘ సభ్యులు మరియు వివిధ కాలనీల అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు, శానిటేషన్ సిబ్బంది, నగర దీపికలు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## నిఘా నేత్రాలు నేరాలను అరికట్టేందుకు దోహదం: మంత్రి చామకూర మల్లారెడ్డి



మేడిపల్లి, జూలై11 (ప్రజాపాలన ప్రతినిధి) :నిఘా నేత్రాలు నేరాలను అరికట్టేందుకు దోహదపడతాయని కార్మికశాఖ మంత్రివర్యులు చామకూర మల్లారెడ్డి పేర్కొన్నారు. పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 6వ డివిజన్ రాయాంచ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా మంత్రి చామకూర మల్లారెడ్డి, మేయర్ జక్కా వెంకట్ రెడ్డి, డిప్యూటీ మేయర్ కుర్ర శివ కుమార్ గౌడ్ హాజరై స్థానిక కార్పొరేటర్ కోల్తూరి మహేష్ తో కలిసి సీసీ కెమెరాలు ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ కార్పొరేషన్లోని అన్ని డివిజన్లలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. డివిజన్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినందుకు కార్పొరేటర్ మహేష్ ను, కాలనీవాసులు మంత్రి మల్లారెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కౌడే పోచయ్య, కార్పొరేషన్ టీఆర్ఎస్ అధ్యక్షుడు దర్గా దయాకర్ రెడ్డి, నాయకులు కుర్ర శ్రీకాంత్ గౌడ్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## వలిగొండ నూతన ప్రెస్ క్లబ్ ఎన్నిక

వలిగొండ ప్రజాపాలన ప్రతినిధి వలిగొండ మండలం నూతన ప్రెస్ క్లబ్ ఎన్నిక ఆదివారం ఆర్ బి ఆర్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించడం జరిగింది. ఈ ఎన్నికల్లో అధ్యక్షునిగా పడమటి దామోదర్ రెడ్డి ఆంధ్రప్రభ, గౌరవ అధ్యక్షుడిగా పెద్దిటీ దామోదర్ రెడ్డి నమస్తే తెలంగాణ, ప్రధాన కార్యదర్శిగా శివనాథుల రమేష్ సాక్షి , ఉపాధ్యక్షులుగా రాపోల్ పవన్ కుమార్ ధ్వని , ఆలకుంట్ల కృష్ణ సూర్య ,సహాయ కార్యదర్శులుగా ఎమ్మే బాలరాజు వార్త ,గన్నెబొయిన నర్సింహా అక్షరం , కోశాధికారిగా కట్ట శ్రీనివాస్ మరో కిరణాలు , కార్యవర్గ సభ్యులుగా యానాల సత్యనారాయణరెడ్డి ఆంధ్రభూమి , కూర శ్రీనివాస్ నవ తెలంగాణ , షాబుద్దీన్ వెలుగు , ఎర్ర శ్రీకాంత్ మెట్రో ఉదయం , వేలిమినేటి రమేష్ ప్రజా పాలన , సుక్క గణేష్ ప్రజా జ్యోతి , నజీబ్ దిశ లను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం శ్రమిస్తున్న మండలంలోని ప్రజా ప్రతినిధులు,అధికారుల సహాయ సహకారాలతో ముందుకు సాగుతామని అన్నారు.

## మధిర మండల,పట్టణ కాంగ్రెస్ శ్రేణులకు విజ్ఞప్తి

**నేడేఉదయం 10.గంటలకు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ ఆఫీస్ నుండి సైకిల్ ర్యాలీ**



మధిర జులై 11, ప్రజాపాలన ప్రతినిధి: మున్సిపాలిటీదీవఅఖిల భారత కాంగ్రెస్ కమిటీ మరియు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీలి పిలుపుమేరకు సిఎల్పీ నాయకులు,మధిర శాసనసభ్యులు భట్టి విక్రమార్క మల్లుగారి ఆదేశానుసారం. రోజురోజుకు పెరుగుతున్న. డీజిల్,పెట్రోల్,గ్యాస్ ధరలకు నిరసనగా రేపు ఉదయం 10.గంటలకు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ ఆఫీస్ నుండి సైకిల్ ర్యాలీ నిర్వహించ బడును కావున మధిర మండల,పట్టణ కాంగ్రెస్ నాయకులు. యువజన కాంగ్రెస్ నాయకులు. కాంగ్రెస్ కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరుకుంటున్నాము సూరంసెట్టి కిషోర్, మిరియాల వెంకట రమణగుప్తా, చావా వేణుమధిర మండల,పట్టణ,బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు.

## టిఆర్ఎస్ ప్రభుత్వంలో అన్ని కులాలకు సముచిత స్థానం:కాకతీయ కమ్మ సేవా సమితి సేవలు అభినందనీయం




మధిర ప్రజా ప్రతినిధి 11వ తేదీ మున్సిపాలిటీటిఆర్ఎస్ మండల అధ్యక్షులు రావూరి శ్రీనివాస రావు.తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో అన్ని కులాలకు సముచిత స్థానం దక్కిందని హైదరాబాదులోని అన్ని కులాలకు 5 ఎకరాల స్థలం స్థలం కేటాయించటం జరిగిందని దీనిలో భాగంగానే కమ్మ సంఘాన్ని కూడా ఐదు ఎకరాలు భూమి కేటాయించడం జరిగిందని టిఆర్ఎస్ మండల అధ్యక్షులు రావూరు శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఆదివారం కాకతీయ కమ్మ సేవా సమితి ఆధ్వర్యంలో గత 48 రోజులుగా కరోనా బాధితులకు భోజన సదుపాయం అందించిన సంగతి విదితమే ఈ సందర్భంగా స్థానిక రిక్రియేషన్ క్లబ్ ఆవరణలో చెరుకూరి నాగార్జున అధ్యక్షతన జరిగిన ముగింపు సమావేశంలో రావూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వంలో అన్ని కులాలకు సముచిత స్థానం దక్కుతుందన్నారు. మధిర లో కూడా కమ్మ సంఘానికి ప్రభుత్వ స్థలం వచ్చే విధంగా తన వంతు సహకారం అందిస్తామన్నారు. కాకతీయ కమ్మ సేవా సమితి ఆధ్వర్యంలో కరోన బాధితులకు సుమారు 45 రోజుల పాటు భోజన సదుపాయం కల్పించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం, రంగస్థల కళాకారుల సమాఖ్య గౌరవ అధ్యక్షులు పుతుంభాక శ్రీ కృష్ణ ప్రసాద్, సిపిఎం నాయకులు కట్టా గాంధీ, కాకతీయ కమ్మ సంఘం అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ రావు, తదితరులు పాల్గొన్నారు.

## 32 వ డివిజన్ లో ఇంటింటికి పచ్చటి మొక్క



బాలాపూర్: జులై 11, ప్రజాపాలన ప్రతినిధి: ఇంటింటికీ 6 మొక్కలు పంపిణీ చేసిన కార్పొరేటర్ వేముల నరసింహ్మా, మీర్ పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 32 వ డివిజన్ కార్పొరేటర్ వేముల నర్సింహ్మా ఆధ్వర్యంలో పట్టణ ప్రగతి భాగంలో హరితహారాన్ని రాష్ట్ర ప్రభుత్వం పది రోజులలో పని దినముల చివరి శనివారం రోజు నా ఇంటింటికి ఆరు మొక్కలు ఇచ్చారు. ప్రతి కాలనీవాసులకు మొక్కలు నాటి సంరక్షించే బాధ్యత మీదిని చెప్పారు. కార్యక్రమంలో కాలనీవాసులు పిల్లలు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# పొన్నెకంటి సంజీవ రాజు జన్మదినం సందర్భంగా పేదలకు అన్నదానం

**ముఖ్య అతిథిగా పాల్గొన్న భారత రత్నఅంబేద్కర్ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు మద్దెల శివ కుమార్**

**పొన్నెకంటి సంజీవ రాజు సామాజిక సేవలు స్ఫూర్తిదాయకం !**

**భారతరత్న అంబేడ్కర్ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు మద్దెల శివ కుమార్**



కొత్తగూడెం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, జులై 11, ప్రజాపాలన ప్రతినిధి:దివంగతులైన కన్నతండ్రి పేరుమీద సత్యం మెమోరియల్ స్వచ్ఛంద సంస్థను స్థాపించి ప్రతి నెల 2.3 అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తూ..అటు పాత కొత్తగూడెం అర్బన్ హెల్త్ సెంటర్ కో ఆర్డినేటర్ గా కోవిడ్ మొబి లై సింగ్ ఆఫీసర్ గా కరోనా ఉపద్రవం నుండి అహర్నిశలు శ్రమిస్తూ విశిష్టమైన కోవిడ్ సేవలను అందిస్తున్న పొన్నెకంటి సంజీవ రాజు సామాజిక సేవలు అభినందనీయమని వారిని ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని భారతరత్న అంబేడ్కర్ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు మద్దెల శివ కుమార్ ఉద్ఘాటించారు. 11 07 2021 నాడు పొన్నెకంటి సంజీవ రాజు జన్మదినం సందర్భంగా స్థానిక బస్టాండ్ ఆవరణలో సత్యం మెమోరియల్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో దాదాపు 100 మంది నిరుపేదలకు బిర్యానీ పొట్లాలను మంచి నీటిని అందించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నమద్దెల శివ కుమార్ మాట్లాడుతూ అన్ని దానాలలో అన్నదానం గొప్పదని ఆకలితో కడుపు మాడుతున్న వాడికి ఇంత అన్నం పెట్టి కడుపు నిండితే అప్పుడు అతడు ఇతర విషయాల మీద మనసు లగ్నం చేస్తాడని అటువంటి అన్నదానాలు నిరంతరం కొనసాగిస్తూ సంజీవ రాజు అన్నదానాలసంజీవ రాజుగా పేరు ప్రఖ్యాతులు గడి స్తున్నాడని కన్న కొడుకులు తండ్రి ఆస్తులకు వారసులుగా ఉంటారు తప్ప ఆశయాలకు కాదని అటువంటి సంజీవ రాజు తన శిష్యుడు కావడం ఎంతో గర్వకారణమని మద్దెల ఆనందం వ్యక్తం చేశారు సంజీవ రాజు ఇంకా ఉన్నత శిఖరాలను అధిరోహించి సామాజిక సేవలు ఇంకా విస్తృత పరచాలని మద్దెల ఆకాంక్షించారు. లిఈ అన్నదాన కార్యక్రమంలో మద్దెల మరియు పొన్నెకంటి సంజీవ్ రాజు తో పాటు సత్యం మెమోరియల్ ఫౌండేషన్లి లిజనరల్ సెక్రెటరీ శ్రీమతి జయమ్మ కార్యదర్శులు పుత్రికలి లిరత్నాలు సమతా మరియు వర్షిత భారత రత్న అంబేద్కర్ సంక్షేమ సంఘం నాయకులులి లిజనరల్ సెక్రెటరీ మంద హనుమంతు సలహాదారులు కోలపూడి ధర్మరాజు ఉప సర్పంచ్ దుర్గేష్ ప్రచార కార్యదర్శి లావుడియా సత్యనారాయణ సుక సురేష్ శ్రీనివాస్ యాదవ్ భాను తదితరులు పాల్గొన్నారు.

## త్వరలోనే ఉపాధ్యాయ ప్రమోషన్స్,బదిలీలు




మధిర జులై 11, ప్రజాపాలన ప్రతినిధి: మున్సిపాలిటీరాష్ట్ర ప్రభుత్వం త్వరలోనే ఉపాధ్యాయపదోన్నతులు,బదిలీలనుచేపట్టబోతుందని PRTU జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.రంగారావు తెలిపారు. ఈ రోజు సిద్దిపేట లోPRTU రాష్ట్ర నాయకత్వం జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్సులతోసమావేశం ఏర్పాటు చేసిందని ఈ సమావేశం లో రాష్ట్రనాయకులు శ్రీపాల్ రెడ్డి ,కమలాకర్ ఎం.ఎల్.సి లుమాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారమై ముఖ్యమంత్రి వద్ద నుండి స్పష్టమైన హామీ వొచ్చినట్లు వారు తెలిపారని ఈ సమావేశానికి లిజిల్లా అధ్యక్షులు మోతుకురి మధులి తో కలసి తాను హాజరైనట్లు పేర్కొన్నారు. రాష్ట్ర స్థాయి సమావేశం లో ప్రమోషన్స్,బదిలీలు ముఖ్యమంత్రి హామీ మేరకు త్వరగా జరిగేటట్లు అధికారులు చర్యలు తీసుకోవాలని పి.ఆర్.సి పై అనామలీస్ కమిటీ వేసి లోపాలను సవరించాలనిసి.పి.యెస్ విధానాన్ని రద్దు చేయాలని2003 డి.ఎస్.సి వారికి పాత పెన్షన్ వర్తింపచేయాలని398 స్పెషల్ టీచర్స్ కు నోషనల్ ఇంక్రిమెంట్లుమంజూరీచేయాలనిఉపాధ్యాయులకు మెరుగైన వైద్య సేవలు అందేలా నూతన హెల్త్ కార్డు విధానాన్ని ప్రవేశపెట్టాలని తీర్మానం చేసినట్లు పేర్కొన్నారు. ఆన్ లైన్ బోధన విజయవంతానికి ఉపాధ్యాయులు కృషి చేయాలని పి.ఆర్.టి.యు నాయకత్వం పిలుపునిచ్చినట్లు పేర్కొన్నారు.

## మొక్కలు నాటి చెత్త సేకరణ ట్రాలీలను ప్రారంభించిన ఎంపీ వెంకటేష్ నేత



బెల్లంపల్లి జూలై 11 ప్రజా పాలన ప్రతినిధి: మూడో విడత పట్టణ ప్రగతి లో భాగంగా ఆదివారం నాడు బెల్లం పెల్లి మున్సిపాలిటీ పరిధిలోనీ మున్సిపల్ చెత్తను సేకరించే వాహనాలను ప్రారంభించి మొక్కలు నాటిన పెద్ద పెల్లి పార్లమెంట్ సభ్యులు బోర్లకుంట వెంకటేష్ నేత. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కలు నాటడం ప్రతి ఒక్కరు అలవాటుగా మార్చుకోవాలి అని మొక్కలు నాటడం కాదు వాటిని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత కూడా మనదేనని అన్నారు. చెట్లు మానవాళికి మనకు తెలియకుండానే ఎంతో ఉపయోగపడతాయని వాటిని కాపాడుకోవడం మా బాధ్యతని అన్నారు. అనంతరం మున్సిపల్ కార్యా లయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మున్సిపల్ చెత్తను చేరవేసే నూతన ట్రాలీలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పార్లమెంటు సభ్యులు వెంకటేష్ నేత, ఎమ్మెల్సీ పురాణం సతీష్, ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య, మున్సిపల్ చైర్ పర్సన్ జక్కుల శ్వేతా శ్రీధర్, కమిషనర్ పంజాల రజిత మున్సిపల్ కౌన్సిలర్లు, తెరాస నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారి శాన్విశ్రీ కి సినీ గేయ రచయిత ఆర్థిక సాయం..



బెల్లంపల్లి జూలై 11 ప్రజా పాలన ప్రతినిధి:తాండూర్ గ్రామానికి చెందిన గోగర్ల మల్లేష్ ప్రమీల దంపతుల కూతురుశాన్విశ్రీ తలకు కిటికీ తగిలి బలమైన గాయం కాగ తైదాలబాపు యువసేన గ్రూప్ లో వచ్చిన మెసేజ్ కి స్పందించి ప్రముఖ సినీ గేయ రచయిత మరియు నిర్మాత తైదల బాపు 15000 (పదిహేను వేల) రూపాయలుఆర్థిక సహాయాన్ని అందించారు. శనివారం తైదల బాపుయువసేన సభ్యులు చిన్నారి తల్లిదండ్రులకు సహాయాన్ని అందించారు. తైదల బాపుఇదే కాక చాలా రకాలుగా ఆర్థిక సాయం అందిస్తు తన మానవతను చాటుకుంటున్నారు, కరోనా లాక్ డౌన్ సమయంలో మంచిర్యాల జిల్లాలో అభినవ సేవా సంస్థ , తైదల బాపు యువసేన ఆధ్వర్యంలో చాలా గ్రామాలకు నెలసరి సరుకులు అందించడం జరిగింది, అలాగే ఈ మధ్యనే మరణించిన గాయకుడు జై శ్రీనివాస్ కి , కిమ్స్ లో చికిత్స పొందుతున్న రచయిత కందికొండ కు, ఇటీవల గోదావరిఖనికి లోని బ్రెయిన్ టీబీ తో బాధపడుతున్న కుమారి వైష్ణవికి , మంచిర్యాల జిల్లా కు చెందిన శంకర్ అనే వ్యక్తి అనారోగ్యంతో బాధపడుతూ ఉంటే సకాలంలో స్పందించి ఆర్థిక సహాయం అందించారు. ఇలా ఎవరైనా ఆపదలో ఉన్నారని తనకు తెలిసిన వెంటనే వారికి నేనున్నాను అంటూ సకాలంలో స్పందిస్తూ పలువురికి ఆర్థిక సాయాన్ని అందిస్తూ వారికి ధైర్యం ఇస్తూ తోడుగా నిలుస్తున్నడు తేదల బాపు. తాండూర్ మండలం మాదారం గ్రామానికి చెందిన ఇతను ఒక సాధారణ సింగరేణి కార్మిక కుటుంబంలో జన్మించి, అనతికాలంలోనే తెలుగు సినీ పరిశ్రమలో తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారు. అలాగే జిల్లాలో తనకు ప్రత్యేక అభిమాన సంఘాలు కూడా ఏర్పడ్డాయి,మొదటి నుండి తనకు సేవాగుణం ఉన్న తైదల బాపు మానవసేవే మాధవసేవ అనిపలు సేవలు అందిస్తూ స్థానిక ప్రజల మన్ననలు పొందుతున్నారు. మంచిర్యాల జిల్లా సింగరేణి ముద్దుబిడ్డ తైదల బాపు ను సింగరేణి సోనుసూద్ గా పలువురు అభినందిస్తున్నారు.

## నాటిన ప్రతి మొక్కను సంరక్షించుకోవాలి: మేయర్ జక్క వెంకట్ రెడ్డి




మేడిపల్లి, జులై11 (ప్రజాపాలన ప్రతినిధి):ప్రతి ఒక్కరూ విధిగా మొక్కలు నాటి వాటిని సంరక్షించుకోవాలనీ పీర్జాదిగూడ నగరపాలక సంస్థ మేయర్ జక్క వెంకట్ రెడ్డి సూచించారు. పట్టణ ప్రగతి, హరితహారం కార్యక్రమంలో భాగంగా 10వ రోజు మేయర్ జక్క వెంకట్ రెడ్డి కార్పొరేషన్ పరిధిలోని 1వ డివిజన్ విశ్వంవిహార్ కాలనీలో పర్యటించారు. పచ్చదనం పరిశుభ్రత పై జరుగుతున్న పనులను పరిశీలించి కాలనీ వాసులు, కమిటీ సభ్యులు, డివిజన్ నాయకులతో కలిసి మొక్కలు నాటారు. అనంతరం 5వ డివిజన్ కార్పొరేటర్ బొడిగే స్వాతి కృష్ణా గౌడ్ ఆధ్వర్యంలో డివిజన్లో జరుగుతున్న హరితహారం కార్యక్రమంలో పాల్గొని ఇంట్లో పెంచుకునే మొక్కలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్రీ చైతన్య స్కూల్ ఆవరణలో ప్రిన్సిపాల్ రమేష్, కార్పొరేటర్ స్వాతి కృష్ణ గౌడ్ తో కలిసి మేయర్ మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో కె నిర్మల, విజలక్ష్మి, ఆంజనేయులు, ప్రశాంత్, అతిక్, అశోక్ రెడ్డి, వెంకటేష్, సత్తి రెడ్డి, 5వ డివిజన్ అధ్యక్షులు గున్నాల అశోక్ రెడ్డి. వర్కింగ్ ప్రెసిడెంట్ పీసర్ల సత్తిరెడ్డి. ఈ కృష్ణారెడ్డి. బైరు వెంకటేష్ గౌడ్ యాసారం బాలరాజు. కొండ చంద్రారెడ్డి, సిఎచ్ . మల్లికార్జున్ రెడ్డి. బి.సందీప్. పి.శ్రీనివాస్, అతిక్, మధు తదితరులు పాల్గొన్నారు.


## రహదారి అభివృద్ధిలో నష్టపోయిన బాధితులను ఆదుకోవాలి

**ఇండియా ప్రజాబంధు పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజు ప్రకాష్**



మంచిర్యాల జిల్లా ప్రతినిధి, జూలై11, ప్రజాపాలన :363 వ జాతీయ రహదారి అభివృద్ధి పనుల్లో ఇండ్లు, ఇండ్ల స్థలాలు కోల్పోయిన బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని ఇండియా ప్రజాబంధు పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజు ప్రకాష్ డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ సింగరేణి జిఎం కార్యాలయం నుంచి మహారాష్ట్ర చంద్రాపూర్ వరకు 363 నెంబర్ జాతీయ రహదారిని నిర్మిస్తున్నారని తెలిపారు. కొత్తగా నిర్మిస్తున్న ఈ జాతీయ రహదారి లో వందలాది కుటుంబాలు ఇండ్లు కోల్పోయి వీధిన పడ్డారని అన్నారు. బాధిత కుటుంబాలకు నష్టపరిహారం చెల్లించకుండానే వారిని ఎల్లగొట్టెందుకు జిల్లా అధికారులు ఒత్తిడి చేస్తున్నారని విమర్శించారు. నలభై , యాభై సంవత్సరాలుగా ఇక్కడే ఉండి జీవనం కొనసాగిస్తున్నా స్థానికులను రహదారి నిర్మాణం పేరుతో బయటకు పంపించడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. అయితే స్థానిక నాయకులు పట్టించుకోకపోగా అధికారులు అధికార పార్టీ కి చెందిన బాధితులను మాత్రమే గుర్తించి , వారి ఇల్లు, ఇడ్ల స్థలాలు మాత్రమే సర్వేలు చేసి నష్ట పరిహారం చెల్లించేందుకు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. నష్టం జరిగినప్పుడు రాజకీయాలకతీతంగా బాధితులందరికీ ఒకే న్యాయం జరగాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రతి బాధిత కుటుంబానికి పది లక్షల రూపాయల తో పాలు ఐదు గుంటల ఇండ్ల స్థలాన్ని కేటాయించాలని డిమాండ్ చేశారు. అధికారుల అలసత్వం వహించి ,, అధికార పార్టీ నాయకులు ఏకపక్ష నిర్ణయం తీసుకుంటే బాధితులతో కలిసి ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

## జెసిబి సహాయంతో పిచ్చి మొక్కలు తొలగింపు




బెల్లంపల్లి జులై 11 ప్రజా పాలన ప్రతినిధి:మూడో విడత పట్టణ ప్రగతి లో భాగంగా ఆదివారం నాడు జెసిబి సహాయంతో పిచ్చి మొక్కలను తొలగించి శుభ్రం చేయించినట్లు ఒకటో వార్డు కౌన్సిలర్ సూరం సంగీత బానేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య మరియు మున్సిపల్ చైర్మన్ జక్కుల శ్వేతా శ్రీధర్లకు తన వార్డులో పిచ్చి మొక్కలు పెరిగి ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతూ దోమల బారిన పడి ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారని చేసిన విజ్ఞప్తి మేరకుగత ఎన్నో సంవత్సరాలుగా పెరిగి వృక్షాలు అయినా పిచ్చి మొక్కలను ఆబియూదివారం నాడు జెసిబి ని సమకూర్చగా మధునన్న నగర్, మున్సిపల్ వాటర్ ట్యాంక్, ఫైర్ స్టేషన్, ఫ్లైఓవర్ బ్రిడ్జి చుట్టుపక్కల జేసీబీ తోని పిచ్చి మొక్కలు తొలగించడం జరిగిందనీ తెలిపారు. శుభ్రం చేసిన స్థలాల్లో రాబోయే కేటీఆర్ బర్త్ డే సందర్భంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టడానికి ఏర్పాటు చేస్తున్నామని ఆమె తెలిపారు. అడగగానే రోజంతా జెసిబి ని సమకూర్చిన మున్సిపల్ చైర్మన్ జక్కుల శ్వేత శ్రీధర్కు ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్యకి మున్సిపల్ కమిషనర్ జంపాల రజిత కి ఆమె ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ సూరం సంగీత బానేశ్, జేఏసీ నాయకులు. బస్తి ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## పీర్జాదిగూడలో క్రాస్ ఫిట్ ఫిట్నెస్ జిమ్ ను ప్రారంభించిన మంత్రి మల్లారెడ్డి



మేడిపల్లి, జులై 11 (ప్రజాపాలన ప్రతినిధి) :శారీరిక దృఢత్వంతో పాటు చక్కటి ఆరోగ్యాన్ని పెంపొందించుకోవడానికి జిమ్ లు దోహదపడతాయని కార్మికశాఖ మంత్రివర్యులు చామకూర మల్లారెడ్డి పేర్కొన్నారు. పీర్జాదిగూడ ప్రధాన రహదారి రిలయన్స్ బిల్డింగ్ లో నూతనంగా ఏర్పాటు చేసిన క్రాస్ ఫిట్ ఫిట్నెస్ జిమ్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మంత్రి చామకూర మల్లారెడ్డి, పీర్జాదిగూడ నగర మేయర్ జక్కా వెంకట్ రెడ్డి, డిప్యూటీ మేయర్ కుర్ర శివ కుమార్ గౌడ్ హాజరై జిమ్ ను ప్రారంభించారు. జిమ్ లో అధునాతన పరికరాలతో అనుభవం కలిగిన వారితో శిక్షణ ఇవ్వనున్నట్లు నిర్వాహకులు పొన్నం చిరంజీవి గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మద్ది యుగేందర్ రెడ్డి, భీమ్ రెడ్డి నవీన్ రెడ్డి, కౌడే పోచయ్య, కోల్తూరి మహేష్, పీర్జాదిగూడ టీఆర్ఎస్ అధ్యక్షులు దర్గా దయాకర్ రెడ్డి, నాయకులు కుర్ర శ్రీకాంత్ గౌడ్, అల్వాల్ దేవేందర్ గౌడ్, లేతాకుల రఘుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


# ప్రజాపాలన

జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.

**బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు**

| | | | | |
|---|---|---|---|---|
| కడమంచి నారాయణ దాస్ | - | చేవెళ్ల | - | 9849526878 |
| డి. వరప్రసాద్ | - | తెల్లాపూర్ | - | 9553999990 |
| గణేష్ | - | బాలాపూర్ | - | 7993047109 |
| నరోత్తమ్‌రెడ్డి | - | మేడిపల్లి | - | 9346970159 |
| వెంకటచారి | - | మందమర్రి | - | 9440868581 |
| వెంకటస్వామి | - | మంచిర్యాల | - | 9515048103 |
| కళ్యాణ్ సి.ఎం. | - | కూకట్‌పల్లి | - | 7842672389 |
| ఎం. గైబులు | - | వికారాబాద్ | - | 9704570475 |
| శైలజ | - | శేర్లింగంపల్లి | - | 8919627871 |
| సత్య కిషోర్ | - | సిద్దిపేట | - | 6309723472 |
| సిహెచ్.ఆంజనేయులు | - | పరిగి | - | 966410714 |
| గొట్టె సురేందర్ | - | మంచిర్యాల టౌన్ | - | 9248528680 |
| బోడ మనోహర్ నంద | - | కరీంనగర్ | - | 9492417684 |
| బోడ మమత | - | జగిత్యాల | - | 9491127684 |
| ఓవి.దుర్గారావు | - | భద్రాద్రి కొత్తగూడెం | - | 9581872881 |
| జె.రాంబాబు | - | అశ్వరరావుపేట | - | 9505678245 |
| బి.శ్రీకాంత్ | - | భద్రాచలం | - | 9398430470 |
| సి.సుధీర్‌కుమార్ | - | సుజాతనగర్ | - | 9701992529 |
| రాజేందర్ ప్రసాద్ | - | ఖమ్మం | - | 7013953536 |
| పి.ఎన్.శ్రీనివాస్ | - | మధిర | - | 9030821362 |
| గంజిగుంట్ల వెంకన్న | - | పాలేరు | - | 9848895405 |
| ఆర్.రాజేశ్వర్ రావు | - | మయూర్ సెంటర్ | - | 9160400339 |
| మాలేడు నరేందర్ | - | ఖమ్మం రూరల్ | - | 8074550397 |
| టిఎస్.చక్రవర్తి | - | ఖమ్మం టౌన్ | - | 9948327333 |
| కె.సత్యం | - | పటాన్‌చెరు | - | 9866500289 |

## బౌద్ధం - సోషలిజం

# సోషలిజం అంటే ఏమిటి?



- బి ఎస్ రాములు
సెల్: 8331966987

(ఆరవ భాగం)

**రాజ్య అవతరణ సిద్ధాంతాలు:**

బుద్ధుడు, సోక్రటీస్, ప్లేటో, అరిస్టాటిల్‌ల కంటే ముందే న్యాయ సిద్ధాంతాన్నీ, రాజ్య ఉనికి, అభివృద్ధి సిద్ధాంతాన్ని రూపొందించాడు. హాబ్స్, లాక్, రూసోల కంటే ముందే సామాజిక ఒడంబడిక రాజ్య అవతరణ సిద్ధాంతాన్ని, ఆనందుని సహాయంతో బ్రాహ్మణీయతకు ప్రతికూలంగా స్త్రీ హక్కులు సిద్ధాంతాన్ని, బౌద్ధ సంఘ నిర్మాణాన్ని మార్క్స్ కంటే ముందే సోషలిస్టు లక్షణాలు గలిగిన సమాన హక్కుల సభ్య సమాజ నిర్మాణ సిద్ధాంతాన్ని చెప్పాడని కంచ ఐలయ్య పి. హెచ్.డి. థీసిస్ 'గాడ్ యాజ్ ఎ పొలిటికల్ ఫిలాసఫర్' అనే గ్రంథాన్ని చదివిన ఎవరికైనా అర్థమౌతుంది. ఐలయ్య దళిత దృక్పథంతో రాసిన ఈ థీసిస్ ఇప్పటివరకు వచ్చిన రాజకీయ తత్వశాస్త్రంలో ఒక చాలెంజిని విసిరింది.

**గ్రీకు డైలెక్టిక్స్, బుద్ధుని డైలెక్టిక్స్:**

డైలెక్టిక్స్ అంటే తొలి అర్థం సంభాషణలు. సోక్రటీస్, నాగార్జునుడు తదితరులు సంభాషణల రూపంలో తాత్విక చర్చలు గావించారు. బుద్ధుడి నుండి మహాత్మా జ్యోతిబా ఫూలే, జిడ్డు కృష్ణమూర్తి దాకా తాత్విక చర్చలు సంభాషణల రూపంలో సాగుతుండేవి. కాలక్రమంలో డైలెక్టిక్స్ అనే పదం స్థిరపడింది. దాన్ని ముందే చెప్పినట్టు గతితత్వం (చలనతత్వం) అనే బదులుగా గతితర్కం అని తెలుగులో అనువదించారు. గ్రీకులోని గతితర్కం, బుద్ధుడి గతితర్కం నుంచి కొంత స్ఫూర్తి పొందాయి. వైరుధ్యం, పరిణామం, గుణం, అభావం అను మౌలిక గతితార్కిక సూత్రాలను విస్తృతంగా చర్చించి జీవితానికి అన్వయించి ఆచరించి ప్రాపంచిక దృక్పథంగా రూపొందించిన తొలి తత్త్వవేత్త సామాజిక, రాజకీయ శాస్త్రవేత్త, విప్లవకారుడు బుద్ధుడు. బుద్ధుడి నుంచి తీసుకున్న సోషలిజం, గతితర్కం నేటి విభిన్న సోషలిస్టు, మార్క్సిస్టు సిద్ధాంతాల్లో మనకు దర్శనం ఇస్తాయి. మనం భారతీయులుగా బౌద్ధం నుంచి ప్రపంచ సోషలిస్టు సమాజ చరిత్రను తిరగరాయవలసి ఉంది. ఆసియా దేశాలకు జరిగిన అన్యాయాన్ని సరి జేయాల్సి ఉంది. చార్వాకుల భౌతికవాదం, మార్క్సిస్టులు భౌతికవాదంతో పాటు వస్తు వ్యామోహాన్ని కూడా అంగీకరించారు. బౌద్ధం వస్తు వ్యామోహాన్ని నిరసించింది. భౌతిక అభివృద్ధిని కోరుతూనే వస్తు వ్యామోహాన్ని నిరసించడం బౌద్ధానికే సాధ్యపడింది.

**బౌద్ధం విశిష్ఠత:**

బౌద్ధం ప్రేమ, జ్ఞానం, విద్య, వైద్యం, ఐక్యత ద్వారా సోషలిజాన్ని ఆచరిం చింది. యూరపులోని సోషలిస్టులు కూడా కొందరు ఇలాగే ప్రతిపాదించారు. మార్క్సిజం మాత్రం శత్రువులను వెదకడం, ద్వేషం, రాజ్యాధికార వాదం, ఘర్షణ ద్వారా సోషలిజాన్ని ప్రతిపాదించింది. ఫ్రాయిడ్ చెప్పిన అంతచ్చేతన, మనస్తత్వ శాస్త్రం బుద్ధుని కాలం నాటికే మనదేశంలో తత్వశాస్త్రంలో ప్రాపంచిక దృక్పథంలో భాగమైంది. అందుకే మన తత్వశాస్త్రాలు మనిషిని, మనస్సును, సమాజాన్ని, వర్గాన్నీ ఏకకాలంలో ప్రాథమికం చేశాయి.

బౌద్ధం వ్యక్తిని, వర్గాన్ని, సమాజాన్ని ఒక సమగ్రతలో పరిశీలించి సమాజాన్నించి, వ్యక్తినించి రాజ్యం యొక్క అవసరం లేకుండా చేస్తుంది. అందువల్ల రాజ్యం అదృశ్యం అయ్యే మార్గం బౌద్ధం తాలూకు సోషలిజం ద్వారా సులభంగా సాధ్యపడుతుంది. విద్య, వైద్యం, ప్రేమ ద్వారా సామాజిక ఆచరణ అనే అంశాల్ని క్రైస్తవం, ఇస్లాంలు బౌద్ధం నుంచే స్వీకరించాయి.

**అనేకరూపాల్లో సామాజిక సమానత్వ ఉద్యమాలు:**

సోషలిజం, సామాజిక సమానత్వ ఉద్యమాలు ప్రపంచంలోను, మనదేశంలోను మత ఉద్యమాల రూపంలో, సంస్కృతి ఉద్యమాల రూపంలో కొనసాగాయి. రాజ్యాధికారవాదం పునాదిగా లేకపోవడంవల్ల సామాజిక ఉద్యమాలు రాజకీయ రూపం కోల్పోయి, మత, ధార్మిక, నైతిక, సాంస్కృతిక ఉద్యమాల రూపం సంతరించుకున్నాయి. ఎన్ని సంవత్సరాలు, ఎన్ని తరాలు, ఎంత దీక్షతో చెక్కితే అజంతా, ఎల్లోరా గుహలు రూపొందాయో!. ఆఫ్ఘనిస్తాన్‌లోని బాంబియాన్ శిల్పాలు, గృహాలు చెక్కబడ్డాయో!. ఎంత స్థిర చిత్తం, ఎంత స్థిర జీవనం ఉంటే ఇవి సాధ్యమవుతాయో మనం ఆనాటి ప్రాథమిక టెక్నాలజీ అనుసరించి అంచనా వేసుకోవాల్సింది. సారనాథ్, సాంచీ స్థూపం, అమరావతి వంటివి ఎంత కష్టపడితే, ఇష్టపడితే అవి రూపుదాల్చాయో ఊహించాలి. డెబ్బై యేళ్లలో మనదంటూ ఒక స్వంత పార్లమెంటు భవనాన్ని కూడా నిర్మించుకోలేకపోయాము అని గుర్తు పెట్టుకుంటే, బౌద్ధ, చారిత్రక కట్టడాలు శతాబ్దాల తరబడి లక్షలాదిమందిని ఎలా ఆకర్షిస్తూ నిర్మించబడుతూ వచ్చాయో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు.

చాలా యూరప్ దేశాలు చాలా కాలం అనాగరిక దేశాలుగా, జాతులుగా ఉండి దౌర్జన్యం, బల ప్రయోగం వాటి రాజకీయాలయ్యాయి. ఆసియాలో పుట్టిన బౌద్ధం, క్రైస్తవం, ఇస్లాంలు యూరపు యొక్క సాంస్కృతిక విప్లవ కర్తవ్యాలను నెరవేర్చాయి.

మనదేశంలో సామాజిక, రాజకీయ ఉద్యమాలు నేటికీ మతరూపంలో, కులరూపంలో సాగుతున్నాయనడానికి బి.జె.పి. బి.ఎస్పీ.ల ఉద్యమాలే తాజా ఉదాహరణ. అశోకుడు మొదలుకుని బసవడి దాకా మతాలను రాజకీయ అవసరాల కోసమే వ్యాప్తిలోకి తెచ్చారు. జ్యోతిబాఫూలే బలిచక్రవర్తిని సొంతం చేసుకోవడం, అంబేడ్కర్ బుద్ధుడిని సొంతం చేసుకోవడం ఇక్కడి సామాజిక ఉద్యమాల తీరును తెలుపుతాయి.

**అంబేడ్కర్ విశిష్ఠత:**

యూరపు పరిమితులు తెలుసుకుని ఆసియా దేశాల విషయ ప్రాధాన్యతను గుర్తించాడు అంబేడ్కర్ తాను ప్రతిపాదించిన సోషలిజానికి బౌద్ధ ధర్మం, బౌద్ధ సంస్కృతి ఉద్యమాలను జతచేశాడు. ఇటీవల దక్షిణ అమెరికా, అఫ్ఘనిస్తాన్, ఇరాన్ దేశాల్లోని పోరాటాల్లో క్రైస్తవ, ఇస్లాం వాదాలను సామాజిక ఉద్యమాలకు, రాజకీయాలకు జతచేయడం కూడా మనం చూడవచ్చు.

ఆరెసెస్, బిజెపిలు రామజన్మభూమి వంటి వందల నినాదాలను లేవదీయ దల్చుకున్నది. గత 30 యేళ్ళుగా యిందుకు అనువుగా చరిత్ర పుస్తకాలను తిరగరాస్తున్నది. మార్క్సిజం పెంచిన ద్వేషం తనవారిని కూడా బలి తీసుకుంది. మార్క్సిస్టు సోషలిజం నమూనాలు రాజకీయ ఆధిపత్యం మీద ఆధారపడ్డంవల్ల వీడెంత వాడెంత అంటూ ప్రేమ, కరుణ, పరోపకారం, సేవ ద్వారా కాకుండా మంది మీద పెత్తనం చేసే సోషలిస్టు సంస్కృతిగా మారిపోయింది. సోషలిస్టు సంస్కృతి రాజ్యాధికారాన్ని అదృశ్యం చేసేదిగా ఉండాలి. రాజ్యాధికారం మీద ఆధారపడ్డ మార్క్సిజం లాంటివి సోషలిస్టు సంస్కృతిని నిర్మించడం సాధ్యం కాలేదు. బౌద్ధ ధర్మం, బౌద్ధ సంస్కృతి, బౌద్ధ సోషలిజం యూరపు సోషలిజంలోని లోపాల్ని సరిచేస్తాయి.

**అంబేద్కరిజం విశిష్ఠత:**

బౌద్ధ సోషలిజాన్ని ప్రజాస్వామికాన్ని, మార్క్సిజంలోని సామాజిక ఆర్థిక వాదాల్ని తనదైన రీతిలో సొంతం చేసుకున్న ఆధునిక రూపంలోని సోషలిజమే అంబేద్కరిజం. ప్రపంచ సోషలిజం నిర్మాణానికి అంబేద్కరిజం ప్రాపంచిక దృక్పథంగా ఉపయోగపడుతుంది. మనం చేసే బౌద్ధం చర్చ అంబేద్కరిజంలో భాగమే. ఇలా బౌద్ధం - సోషలిజం అంటే బుద్ధుని నుండి అంబేడ్కర్ దాకా గల సోషలిజం అని అర్థం కూడా.

**మార్క్స్ రాజ్యాధికారవాదం:**

బుద్ధుడు ఒక గొప్ప రాజనీతి శాస్త్రవేత్త కూడా. బుద్ధుడికన్నా అదనంగా మార్క్స్ చెప్పింది ఒకటుంది. అదే రాజ్యాధికార వాదం. అంబేడ్కర్ ఇందులోని లోపాలను సరిచేసి రాజ్యాధికార వాదాన్ని ప్రజాస్వామీకరించాడు. రాజ్యాధి కారాన్ని అంబేడ్కర్ ప్రజాస్వామీకరించడానికి తోడుగా సామాజిక సంస్కృతిలో బౌద్ధం యొక్క ఆవశ్యకతను నొక్కి చెప్పాడు. తద్వారా అంబేద్కరిజం ప్రపంచ సోషలిజం నమూనాల్లో అత్యంత ఆధునిక రూపాల్లో ఒకటి అయింది.

మార్క్స్ శ్రమశక్తిని నమ్ముకున్నాడు. రాజ్యాధికారాన్ని లక్ష్యం చేసుకున్నాడు. బుద్ధుడు మానవున్ని నమ్ముకున్నాడు. మనిషిలోని మానవత్వాన్ని విశ్వసించాడు. అంగులీమాలుడినుండి ఎంతోమందిని కౄరత్వం నుండి, కరుడుకట్టిన హృదయాలనుండి మానవ హృదయాన్ని తట్టిలేపాడు. మార్క్స్ శ్రమశక్తిలో మహిళల శ్రమశక్తిని మర్చిపోయాడు. అందువల్ల మార్క్స్ అర్థశాస్త్రం అదనపు విలువ సిద్ధాంతాలు అసంపూర్ణం. అర్ధసత్యాలయ్యాయి. శాస్త్రవేత్తలెందరో ఎన్నో వైజ్ఞానిక ఆవిష్కరణలు చేవారు. వారి శ్రమశక్తిని, మేధో శక్తిని మార్క్స్ తన పరిధిలోకి తీసుకోలేదు. తద్వారా మార్క్సిజంలోని అర్థశాస్త్రం, తత్వశాస్త్రం పావుసత్యమైపోయింది. అర్థ సత్యం నుంచి పావుసత్యమైపోయింది. రాజ్యాధికార వాదాన్ని నమ్ముకోవడంతో మార్క్సిజం అధికార వాదంగా మారిపోయింది. దానికి స్పష్టంగా కార్మికుల పేరిట నియంతృత్వం చెలాయించడం అని కూడా చెప్పడం జరిగింది. కార్మికుల కోసం కమ్యూనిస్టులు చేసిన కృషి మహోన్నత మైనది. ఈనాడు కార్మికులు, మధ్య తరగతి అనుభవిస్తున్న అనేక సౌఖ్యాలు, సౌకర్యాలు మార్క్స్, ఎంగెల్స్, రష్యా, చైనా విప్లవాల ఫలితాల పర్యవసానమే అని మరిచిపోకూడదు. అంబేద్కరిజం వీటికి అదనంగా బౌద్ధంలోని మానవీయ విలువలను, ప్రజాస్వామ్య వ్యవస్థను ముందుకు తెచ్చింది. అంబేడ్కర్ కూడా రాజ్యాధికారం అన్ని తాళాలను తెరిచే కీ అని చాలా స్పష్టంగా చెప్పాడు. కానీ, అది మార్క్స్ చెప్పిన నియంతృత్వం కాదు. అవి ప్రజాస్వామిక సోషలిస్టు వ్యవస్థ.

**బౌద్ధం ఒక సోషలిస్టు వ్యవస్థ:**

నాస్తిక హేతువాద, అనాత్మ శాస్త్రీయ ఆలోచనా విధానాన్ని గురించి నొక్కి చెప్పి సమాజాన్ని ముందుకు నడిపిన బౌద్ధం ఒక సోషలిస్టు వ్యవస్థ. అందులో హోల్‌టైమర్లు, ప్రజలు మొదలైన స్థాయి భేదాలు కూడా ఉన్నాయి. బౌద్ధం తాలూకు సోషలిస్టు వ్యవస్థ పితృస్వామిక, పురుషాధిపత్య సోషలిస్టు వ్యవస్థే. నేటి స్త్రీ వాదం అర్థంలో మార్క్సు సోషలిజంగానీ, బౌద్ధ సోసలిజంగానీ సమగ్రమైన సోషలిజం అని అనలేము. బుద్ధుడు స్త్రీలపట్ల సానుభూతితో ఉండేవాడు. ఆనాటి మగవాడిగా బుద్ధుడిలోనూ మగవాళ్ళ చారిత్రక పరిమితి ఉండేదని గుర్తించడం అవసరం.

బౌద్ధానికి రాజ్యాధికారం మీదేకాదు ఆస్తిమీద, భౌతిక సుఖాల మీద కూడా పెద్ద ఆసక్తి లేదు. మార్క్సిజం యీ మూడింటిమీద ఆధారపడుతుంది. బౌద్ధం జ్ఞానంపట్ల, పరోపకారం పట్ల దృష్టి నిలిపింది. అందువల్ల అది అధికారం కావాలని కోరుకోవడం కాకుండా అందరికీ జ్ఞానాన్ని అందించడం, సేవ చేయడం సామాజిక సంస్కృతి జీవనాన్ని అందించడం మౌలిక లక్ష్యంగా సేవా దృక్పథంతో ముందుకు సాగింది. బౌద్ధం కాలం నాడు అవసరాలు తక్కువ ఉండేవి. తక్కువ సంపద, ఎక్కువ పారిశ్రామిక ఉత్పత్తులు ప్రారంభమైన తర్వాత మార్క్స్, ఎంగెల్స్‌లు అంబేడ్కర్ కాలానికి పని విభజన, వర్గ విభజన పెరిగింది. అవసరాలు పెరిగాయి. చట్టాలు పెరిగాయి. అందువల్ల మార్క్స్, ఎంగెల్స్‌ల వలెనే అంబేడ్కర్ కూడా రాజ్యాధికారం అన్నీ తాళాలు తెరిచే కీ అని చెప్పడం జరిగింది.

(తరువాయి భాగం వచ్చే సంచికలో)



## గాంధీ భవన్ సాక్షిగా మంత్రి ఎర్రబెల్లి దిష్టిబొమ్మ దహనం

హైదరాబాద్ జులై 10 ప్రజాపాలన: యం.పి.డి.వో. అయిన మహిళా అధికారిని అనుచిత వాఖ్యలు చేసి అవమాన పరిచిన మంత్రి ఎర్రబెల్లి దిష్టి బొమ్మను శనివారం నాడు నాంపల్లి లోని గాంధీ భవన్ సాక్షిగా దగ్ధం చేసిన రాష్ట్ర మహిళా కాంగ్రెస్. వరంగల్ అర్బన్ జిల్లా కమలాపురం మండలం ఉప్పల్ గ్రామంలో 4వ విడత పల్లె ప్రగతి గ్రామ సభలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి అయిన మహిళను ద్వంద్వ అర్థాలు వచ్చే విధంగా అనుచిత వ్యాఖ్యలు చేసి మహిళా లోకానికి కించపరిచిన సంగతి విధితమే. అనుచిత వాఖ్యలు చేసి మహిళను అవమాన పరిచిన తెలంగాణ పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుకు తగిన బుద్ధి చెప్పాలనుకున్నారు తెలంగాణ మహిళా కాంగ్రెస్. అంతే కాకుండా భవిష్యత్తులో ఎవరు కూడా మహిళల గౌరవాన్ని కించపరిచే విధంగా ప్రవర్తించ కూడదు అనే తలంపుతో తెలంగాణ మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు దిష్టి బొమ్మను నాంపల్లి గాంధీభవన్ చౌరస్తాలో నినాదాలు చేస్తూ దహనం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు శ్రీమతి సునిత రావు మరియు యాదాద్రి- భువనగిరి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నీలం పద్మ పాల్గొన్నారు. వివిధ జిల్లాల నుండి అధిక సంఖ్యలో మహిళలు పాల్గొని విజయవంతం చేశారు. ఆలేరు నుండి రేణుక, ధనలక్ష్మి, వరలక్ష్మి, మసరత్, సదాలక్ష్మి, మాధవి, సీరాజ్, పద్మ , మంజుల మొదలగు వారు పాల్గొన్నారు.

## సమాజ సేవలో కాకతీయ కమ్మ సంఘం




మధిర జులై 11, ప్రజాపాలన ప్రతినిధి:మున్సిపాలిటీ మధిరలోకాకతీయ కమ్మ సంఘం అండగా ఉండటం ఎంతో అభినందనీయమని, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ వాసిరెడ్డి రామనాధం పేర్కొన్నారు. మధిరలో కరోనా సోకిన హెూమ్ ఐసోలేషన్లో ఉన్న ప్రతి ఒక్కరికి ఇంటింటికి వెళ్లి కమ్మ సేవా సమితి ఆధ్వర్యంలో భోజనం అందించే కార్యక్రమాన్ని ఆదివారం ముగిసింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధిర కాకతీయ కమ్మ సంఘం ఆధ్వర్యంలో కరోనా కష్టకాలంలో ప్రజలకు అండగా ఉండి 45 రోజులపాటు భోజనం అందించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. కాకతీయ కమ్మ సేవా సమితి బాధ్యులు గడ్డం శ్రీనివాసరావు చెరుకూరి నాగార్జున మాట్లాడుతూ కాకతీయ కమ్మ సంఘం ద్వారా ప్రతి రోజూ దాతల సహకారంతో కులమతాలకతీతంగా కరోనా బాధితుల అందరికీ ఆహారం అందించినట్లు వారు తెలిపారు. చెరుకూరు నాగార్జున అధ్యక్షులు జరిగిన ఈ కార్యక్రమంలో రంగస్థల కళాకారుల సమాఖ్య అధ్యక్షులు పుతుంబాక శ్రీ కృష్ణ ప్రసాద్, రావూరి శ్రీనివాసరావు,కట్టా గాంధీ రిటైర్డ్ ఎంపీడీవో మల్లాది చిన్న వెంకటేశ్వర్లు గడ్డం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మధిర సేవా సమితి సభ్యులను సన్మానించిన కాకతీయ కమ్మ సేవా సమితి



మధిర జులై 11, ప్రజాపాలన ప్రతినిధి:మున్సిపాలిట గత 45 రోజుల నుంచి మధిరలో కోవిడ్ పేషెంట్లకు వేడివేడి భోజనం అందిస్తూ చక్కటి సేవలు అందించిన కాకతీయ కమ్మ సేవా సమితి ఈరోజు క్లబ్ కాంప్లెక్స్ లో ముగింపు సమావేశం జరిగింది. ఈ సమావేశంలో వారికి సహకారం అందించిన దాతలు మరియు సేవలందించిన వాలంటీర్లకు మరియు కోవిడ్ సమయంలో మధిరలో విస్తృత సేవలు అందించిన మధిర సేవా సమితి సభ్యులకు ఘన సన్మానం నిర్వహించినా ఈ కార్యక్రమాన్నిపురస్కరించుకుని మధిర సేవా సమితి అధ్యక్షులు పల్లపోతుల ప్రసాదరావు మాట్లాడుతూ కాకతీయ కమ్మ సేవా సమితి చేసిన సేవలను కొనియాడుతూ అభినందనలు తెలియజేస్తూ ఇకముందు కూడా ఇటువంటి సేవా కార్యక్రమాలు మరింత విస్తృతంగా చేస్తారని ఆశిస్తూ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలియజేశారుఈ కార్యక్రమంలో మధిర సేవా సమితి సభ్యులు పల్లపోతు ప్రసాద్ రావు, చారుగుండ్ల నరసింహమూర్తి, మిర్యాల కాశీ విశ్వేశ్వర రావు, యర్రా లక్ష్మణ్, షేక్ జహంగీర్ కోమటీడి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



## పోలీస్ సర్కిల్ కార్యాలయంలో హరితహారం

మధిర జులై 11, ప్రజాపాలన ప్రతినిధి:మున్సిపాలిటీతెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పట్టణ ప్రగతి కార్యక్రమంలో భాగంగా మధిర లోని సిఐ కార్యాలయంలో హరితహారం కార్యక్రమం సర్కిల్ ఇన్స్పెక్టర్ మురళి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ హరితహారం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వైరా ఏసిపి సత్యనారాయణ పాల్గొని మొక్కలు నాటారు. ఈ హరితహారం కార్యక్రమంలో టౌన్ SI సతీష్ కుమార్ మధిర రూరల్ SI రమేష్ , బోనకల్ SI కొండలరావు, మరియు వైరా,తల్లాడ,కొణిజర్ల లు పాల్గొని మొక్కలు నాటడం జరిగింది.

## హరితహారంలో ప్రతి ఇంటికి మొక్కలు పంపిణీ



మేడిపల్లి, జూలై 11 (ప్రజాపాలన ప్రతినిధి) :పట్టణ ప్రగతి హరితహారం కార్యక్రమంలో భాగంగా పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 16వ డివిజన్ కార్పొరేటర్ బండి రమ్య సతీష్ గౌడ్ ఆధ్వర్యంలో డివిజన్లోని శ్రీపాద కాలనీ, విష్ణుపురి ఎంక్లేవ్ కాలనీలలో ప్రతి ఇంటికి 6 మొక్కలు చొప్పున పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించుకోవాలనీ సూచించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కమిటీ సభ్యులు, టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సినిమాస్కోప్

## శీనయ్య అనుకున్నాం కాని.. వినాయక్ క్లారిటీ



యాక్షన్ చిత్రాల దర్శకుడిగా మంచి పేరు దక్కించుకున్న వివి వినాయక్ లో నటుడు ఉన్నాడు. అప్పుడప్పుడు ఆయన కొన్ని సినిమాల్లో గెస్ట్ గా కనిపించాడు. నటనపై వినాయక్ కు ఇంట్రెస్ట్ ఉండటం వల్లే అప్పుడప్పుడు గెస్ట్ గా కనిపిస్తున్నాడని భావించిన దిల్ రాజు ఆయనతో ఒక పూర్తి స్థాయి సినిమా నిర్మించాలని భావించాడేమో.. వినాయక్ కు తగ్గ స్టోరీ అంటూ శీనయ్యను మొదలు పెట్టారు. దర్శకుడిగా బిజీగా ఉన్నా కూడా వినాయక్ కూడా శీనయ్య సినిమాను కాదనుకుండా ఒప్పుకున్నాడు. షూటింగ్ మొదలు పెట్టినప్పటి నుండి కూడా ఆ సినిమా పై కొందరు అనుమానాలు వ్యక్తం చేస్తూ వస్తున్నారు. పలు సార్లు స్క్రిప్ట్ లో మార్పులు చేర్పులు చేసినా కూడా శీనయ్య సినిమా పూర్తి చేయడంలో విఫలం అయ్యారు. ఇటీవల ఒక మీడియా కు ఇచ్చిన ఇంటర్వ్యూలో వినాయక్ మాట్లాడుతూ... సినిమాకు సినిమాకు మధ్య ఎక్కువ గ్యాప్ రావడానికి కారణాలు చాలా ఉన్నాయి. అందులో శీనయ్య కూడా ఒకటి అన్నాడు. శీనయ్య సినిమా కోసం కొంత సమయంను కేటాయించడం జరిగింది. కాని సినిమా వర్కౌట్ అవ్వదనే ఉద్దేశ్యంతో సినిమాను వదిలేసినట్లుగా ఆయన చెప్పేశాడు. వినాయక్ మాటలను బట్టి చూస్తుంటే మళ్లీ శీనయ్య ను పునః ప్రారంభించే ఉద్దేశ్యం లేనట్లుగా అనిపిస్తుంది. శీనయ్య సినిమా తో వినాయక్ ఫుల్ లెంగ్త్ హీరోగా మారాలని భావించాడు. తనను నిర్మాతగా దిల్ సినిమా తో నిలిపినందుకు గాను వినాయక్ రుణం తీర్చుకునే ఉద్దేశ్యంతో శీనయ్య సినిమాను చేయాలనుకున్నాడు. కాని కథ విషయంలో ముందు నుండే అనుమానాలు.. షూటింగ్ మొదలు పెట్టిన తర్వాత మరింతగా అవ్వడంతో తీసి పరువు తీసుకోవడం ఎందుకు అనే ఉద్దేశ్యంతో యూనిట్ సభ్యులు సినిమాను పక్కకు పెట్టారు అంటూ ఇండస్ట్రీ వర్గాల టాక్.

## వకీల్ సాబ్ వరల్డ్ ప్రీమియర్ తేదీ ఖరారు




బాలీవుడ్ సూపర్ హిట్ మూవీ 'పింక్' ను తెలుగులో వకీల్ సాబ్ గా పవన్ కళ్యాణ్ మరియు వేణు శ్రీరామ్ లు రీమేక్ చేసిన విషయం తెల్సిందే. పింక్ కు కమర్షియల్ ఎలివెంట్స్ జోడించి సక్సెస్ దక్కించుకున్నారు. వకీల్ సాబ్ భారీ ఓపెనింగ్స్ ను రాబట్టింది. కాని లాంగ్ రన్ లో నిలువలేక పోయింది. కరోనా సెకండ్ వేవ్ కారణంగా రెండు వారాల లోపులోనే థియేటర్ల నుండి వెళ్లి పోయిన వకీల్ సాబ్ వెంటనే అమెజాన్ ద్వారా ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. అమెజాన్ లో కూడా భారీగానే వకీల్ సాబ్ ను చూశారు. అయినా కూడా బుల్లి తెరపై టెలికాస్ట్ ఎప్పుడెప్పుడు అవుతుందా అంటూ అభిమానులు మరియు మహిళ ప్రేక్షకులు ఎదురు చూస్తున్నారు. ఎట్టకేలకు వకీల్ సాబ్ వరల్డ్ ప్రీమియర్ కు సిద్దం అయ్యింది. జులై 18వ తారీకున ఆదివారం సాయంత్రం 6 గంటలకు స్ట్రీమింగ్ మొదలు పెట్టబోతున్నట్లుగా ప్రకటించారు. జీ తెలుగు వారు ఈ సినిమా ను భారీ మొత్తంకు దిల్ రాజు నుండి కొనుగోలు చేయడం జరిగింది. ఇప్పుడు వారు సినిమా ప్రమోషన్ ను మొదలు పెట్టారు. వరల్డ్ ప్రీమియర్ తేదీని నేడు అర్థరాత్రి సమయంలో అధికారికంగా ప్రకటించారు. సోషల్ మీడియాతో పాటు ఇతర వేదికలపై పెద్ద ఎత్తున ప్రచారం చేస్తూ ఆదివారం భారీ రేటింగ్ ను దక్కించుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. ఈమధ్య కాలంలో జీ తెలుగులో బడా సినిమాలు టెలికాస్ట్ అవుతున్నాయి. కనుక ఈ సినిమా వాటి జాబితాలో జాయిన్ అవ్వబోతుంది. పెద్ద ఎత్తున ప్రచారం చేయడంతో పాటు పవన్ క్రేజ్ యాడ్ అవ్వడం.. మహిళా పాయింట్ అవ్వడం కూడా ఫ్యామిలీ ఆడియన్స్ ను టీవీల ముందు కట్టి పడేసే అవకాశం ఉంటుందని జీ తెలుగు వారు భావిస్తున్నారు. ఈ మధ్య కాలంలో టెలికాస్ట్ అయిన సినిమాలన్నింటితో పోల్చితే వకీల్ సాబ్ సినిమాకు భారీ రేటింగ్ ఖాయంగా కనిపిస్తుంది అంటూ అభిమానులు ఇప్పటి నుండే లెక్కలు వేసుకుంటున్నారు. పవన్ కు జోడీగా శృతి హాసన్ నటించగా కీలక పాత్రల్లో అంజలి.. నివేథ థామస్.. అనన్య నాగళ్ల లు నటించారు. ఆడవారిపై జరుగుతున్న అఘాయిత్యాలకు వ్యతిరేకంగా రూపొందిన ఈ సినిమా విమర్శకుల ప్రశంసలు అందుకుంది. ఇప్పుడు బుల్లి తెరపై అభిమానుల ప్రశంసలు దక్కించుకుంటుందేమో చూడాలి.

## రిలీజ్ డేట్ ప్రకటించకుండానే రికార్డులు మోత



తమిళ స్టార్ హీరో అజిత్ కు ఉన్న స్టార్ డమ్ మరియు క్రేజ్ అంతా ఇంతా కాదు. ఆయన తమిళంలోనే కాకుండా ఇతర భాషల ప్రేక్షకుల్లో కూడా అభిమానంను దక్కించుకున్నాడు. అద్బుతమైన రికార్డును దక్కించుకున్న ఆయన ప్రస్తుతం వాలిమై సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్దం అయ్యాడు. కమర్షియల్ సినిమాలకు పెట్టింది పేరు అయిన హెచ్ వినోద్ దర్శకత్వంలో బోనీ కపూర్ నిర్మించిన ఈ సినిమా పెద్ద ఎత్తున విడుదలకు సిద్దం అవుతుంది. ఎప్పుడు ఈ సినిమా విడుదల అవుతుంది అనే విషయం లో క్లారిటీ లేదు. కాని ఇప్పటికే బిజినెస్ పూర్తి అయ్యింది. గతంలో ఎప్పుడు అజిత్ కెరీర్ లో జరగనట్లుగా ఏకంగా 200 కోట్లకు మించి బిజినెస్ అయ్యిందని అంటున్నారు. 200 కోట్ల బిజినెస్ అనేది రికార్డ్ అంటూ తమిళ మీడియా వర్గాల వారు కూడా అంటున్నారు. అజిత్ సినిమా అంటే అక్కడ ఏ రేంజ్ లో క్రేజ్ ఉంటుందో దీన్ని బట్టి అర్థం చేసుకోవచ్చు. తాజాగా ఈ సినిమా పై ఎంత మంది ఆసక్తిగా ఉన్నారనే సర్వేను ప్రముఖ టికెట్ బుకింగ్ యాప్ బుక్ మై షో నిర్వహించింది. ఆ సమయంలో అతి తక్కువ సమయంలో ఏకంగా 1.7 మిలియన్ మంది ఇంట్రెస్ట్ చూపించారు. సినిమాను ఎప్పుడెప్పుడు చూస్తామా అంటూ వారు ఎంతో ఆసక్తిగా ఉన్నామంటూ ముక్త కంఠంతో చెప్పారు. ఈ స్థాయిలో ఇంట్రెస్ట్ లు బాహుబలి మరియు అవెంజర్స్ ఎండ్ గేమ్ కు కూడా రాలేదు అంటూ ఇండస్ట్రీ వర్గాల వారు అంటున్నారు. ఈ రెండు సినిమాల రికార్డును బ్రేక్ చేసేలా ఈ సినిమా కు ఇంట్రెస్ట్ లు దక్కాయి అంటే వసూళ్ల పరంగా మొదటి రెండు మూడు రోజులు ఎలా ఉంటుందో ఊహించుకోవచ్చు. అద్బుతం ఆవిష్కరించేందుకు గాను మేకర్స్ సిద్దంగా ఉన్నామంటూ చెబుతున్నారు. కనుక సినిమా ఖచ్చితంగా మరో రేంజ్ లో ఉంటుందని అంటున్నారు.

## బ్రేకప్ అయిందని ఒప్పుకున్న అనుపమ



పేరుకు మలయాళ అమ్మాయే అయినా.. తెలుగు ప్రేక్షకులను అమితంగా ఆకట్టుకుని టాలీవుడ్లో స్టార్ హీరోయిన్ అనుపమ పరమేశ్వరన్. ఆమె మలయాళం తమిళ భాషల్లోనూ నటించినప్పటికీ.. ఎక్కువ సినిమాలు చేసింది ఎక్కువ ఫాలోయింగ్ తెచ్చుకున్నది తెలుగులోనే. ఆమెకు సంబంధించిన ఏ వార్త బయటికి వచ్చినా ఎంతో ఆసక్తిగా చూసేది కూడా తెలుగు వాళ్లే. సినీ కెరీర్లో ఇప్పటిదాకా అనుపమకు సంబంధించి ఏ వివాదాలూ రూమర్లూ లేవు కానీ.. ఆమె భారత క్రికెట్ జట్టు ఫాస్ట్ బౌలర్ బుమ్రాతో ప్రేమలో ఉన్నట్లు అప్పట్లో జోరుగా ప్రచారం జరగడం తెలిసిందే. బుమ్రా అనుపమ కలిసి ఎప్పుడూ కనిపించలేదు కానీ.. వీరి మధ్య ఏదో ఉన్నట్లు మాత్రం ఊహాగానాలు బలంగానే వినిపించాయి. కట్ చేస్తే.. కొన్ని నెలల కిందటే బుమ్రా.. సంజన అనే స్పోర్ట్స్ ప్రెజెంటర్ను పెళ్లాడేశాడు. దీంతో అనుపమతో అతడి ప్రేమాయణం గురించి వచ్చిన వార్తలన్నీ రూమర్లే అని ఫిక్సయిపోయారంతా. కానీ ఇప్పుడు అనుపమ తన 'ప్రేమ' గురించి చేసిన వ్యాఖ్యలు ఆసక్తి రేకెత్తిస్తున్నాయి. తాను కూడా జీవితంలో ప్రేమ రుచి చూశానని.. కొంత కాలం ప్రేమలో ఉన్నానని అనుపమ తాజాగా ఓ ఇంటర్వ్యూలో చెప్పింది. నిజ జీవితంలో మీరెప్పుడైనా ప్రేమలో పడ్డారా అని ఆ ఇంటర్వ్యూలో అడిగితే.. "అవును.. ప్రేమలో పడ్డా.. కానీ అది తర్వాత బ్రేకప్ అయింది" అని బదులిచ్చింది అనుపమ. అంతకుమించిన తన ప్రేమ గురించి ఆమె వివరాల్లోకి వెళ్లలేదు. బుమ్రాతో లింకప్ మినహాయిస్తే.. అనుపమ ప్రేమాయణం గురించి మరే రకమైన వార్తలూ రాలేదు మీడియాలో. మరి అనుపమ ఇప్పుడు ప్రేమలో పడ్డా.. బ్రేకప్ అయింది అని అంటున్నది బుమ్రాతోనేనా.. ఆ వ్యక్తి ఇంకెవరైనానా అన్నది ఆమె సన్నిహితులకే తెలియాలి. ఇక కెరీర్ విషయానికి వస్తే.. తెలుగులో కొంచెం గ్యాప్ తర్వాత ఆమె నిఖిల్ సరసన '18 పేజెస్' చేస్తోంది. అదే హీరోతో 'కార్తికేయ-2'లోనూ నటిస్తోంది. 'రౌడీ బాయ్స్' పేరుతో ఆమె కథానాయికగా మరో సినిమా కూడా తెరకెక్కుతోంది.

## అందరి కోరిక తీర్చేందుకే 'ఆచార్య'లో ఇద్దరు



మెగాస్టార్ చిరంజీవి భార్య సురేఖ గారు చాలా కాలంగా కోరుకుంటున్న విషయం ఆచార్య సినిమా తో నెరవేరిపోయింది. చిరంజీవి మరియు చరణ్ లు కలిసి నటించాలి అనేది ఆమె కోరిక. ఆ విషయాన్ని చిరంజీవి మరియు చరణ్ లు పలు సందర్భాల్లో అన్నారు. ఇప్పుడు ఆచార్య సినిమాలో నటించడం వల్ల ఆమె కోరిక మాత్రమే కాకుండా మెగా అభిమానుల అందరి కోరికను వారు తీర్చేశారు. ఆచార్య సినిమా లో మొదట చరణ్ ఉంటాడని ఎవరికి తెలియదు. కనీసం చిత్ర యూనిట్ సభ్యులు అయినా అనుకున్నారో లేదో తెలియదు. ఎప్పుడైతే కథలో కీలక పాత్రలో ఒక స్టార్ హీరో గెస్ట్ గా కావాలని చిరంజీవి తో కొరటాల శివ అన్నాడో ఆ సమయంలో చరణ్ ఈ సినిమాలో నటిస్తే బాగుంటుందనే అభిప్రాయం వ్యక్తం అయ్యిందట. మొదట పది రోజుల కాల్షీట్లను మహేష్ బాబును అడిగి ఆచార్య లో నటింపజేయాలని భావించారు. సినిమాలో అది మంచి పాత్ర ఎక్కువ నిడివి ఉంటే ఖచ్చితంగా మంచి విజయాన్ని సొంతం చేసుకుంటుందనే నమ్మకంను ప్రతి ఒక్కరు వ్యక్తం చేశారు. అందుకే చిరంజీవి ఇంత కంటే మంచి కథ తమ ఇద్దరి కోసం వస్తుందో రాదో తెలియదు అందుకే చరణ్ తో ఈ సినిమా లో కలిసి నటించడం వల్ల అందరి కోరిక తీరుతుందని.. తర్వాత తర్వాత ఆ అవకాశం వచ్చినా రాకున్నా పర్వాలేదు అనుకుని చిరంజీవి ఈ నిర్ణయాన్ని తీసుకున్నారంటూ యూనిట్ సభ్యులు అంటున్నారు. చిరంజీవి మరియు చరణ్ లు ఈ సినిమాలో తండ్రి కొడుకులు గా కాకుండా గురు శిష్యులుగా కనిపించబోతున్నట్లుగా తెలుస్తోంది. ఇద్దరి కాంబో సన్నివేశాలు కొద్ది సమయం మాత్రమే కాకుండా కాస్త ఎక్కువ సమయం ఉంటాయని అంటున్నారు. మెగా స్టార్ చిరంజీవి ఆచార్య సినిమా నిర్మాణంలో కూడా చరణ్ భాగస్వామిగా ఉన్నాడు. ఒక వైపు నిర్మాత అవ్వడంతో పాటు మరో వైపు సినిమాలో కీలక పాత్రను కూడా చరణ్ చేస్తున్న నేపథ్యంలో అంచనాలు భారీగా ఉన్నాయి. సినిమా ఫలితంతో సంబంధం లేకుండా ఆచార్య సినిమా ఒక ఆల్బం మాదిరిగా మెగా అభిమానులకు నిలిచి పోతుంది. సురేఖ గారికి కూడా ఆచార్య సినిమా చాలా ప్రత్యేకంగా నిలుస్తుందని అంటున్నారు. ఈ తండ్రి కొడుకులు కూడా ఆచార్యను ప్రత్యేకంగా భావిస్తారని మెగా కాంపౌండ్ టాక్.

## అభిమానులకు సూపర్ స్టార్ సారీ చెప్పబోతున్నాడా?




తమిళ సూపర్ స్టార్ రజినీకాంత్ హెల్త్ చెకప్ కోసం అమెరికా వెళ్లి నెల రోజులు తిరగకుండానే వెనక్కు వచ్చేశారు. ఆయన ఆరు నెలల పాటు అక్కడే ఉంటారనే వార్తలు వచ్చాయి. ఆయన ఆరోగ్య పరిస్థితి సరిగా లేదని.. అందుకు గాను అమెరికాలో చాలా రోజుల పాటు చికిత్స తీసుకుని ఆ తర్వాత ఇండియాకు వస్తారని భావించగా మూడు వారాల్లోనే చెన్నైలో అడుగు పెట్టారు. అనారోగ్య కారణాల వల్ల రాజకీయాల్లోకి రావడం లేదు అంటూ ప్రకటించిన తర్వాత రజినీకాంత్ అభిమానులను కలిసింది లేదు. అంతకు ముందు పదే పదే అభిమానులతో భేటీ అయిన రజినీకాంత్ పార్టీ గురించి చర్చలు జరిపారు. ఎప్పుడైతే అనారోగ్య కారణాల వల్ల పార్టీ నిర్ణయాన్ని ఉపసంహరించుకున్నారో అప్పుడే కొందరు అభిమానులు ఆయనపై అసంతృప్తి వ్యక్తం చేశారు. కొందరు మాత్రం ఆయన ఆరోగ్యం ముఖ్యం అంటూ రాజకీయాలు వద్దని సలహా ఇచ్చారు. రాజకీయాల్లోకి రావడం లేదు అంటూ ప్రకటించిన తర్వాత మొదటి సారి రజినీకాంత్ అభిమానుల ముందుకు రాబోతున్నాడు. రేపు పలు జిల్లాల అభిమాన సంఘాల నాయకులను కలిసేందుకు రజినీకాంత్ సిద్దం అయ్యారు. రజినీకాంత్ ఫ్యాన్ మీటింగ్ అంటే పండగ వాతావరణం ఉంటుంది. చెన్నైకు పెద్ద ఎత్తున అభిమానులు తరలి రావడంతో పాటు ఆయన్ను కలిసి ఫొటోలు దిగేందుకు వేలాది మంది ఆసక్తి చూపిస్తూ ఉంటారు. అభిమానులు పెద్ద ఎత్తున రాబోతున్న నేపథ్యంలో సినీ వర్గాల్లో మరియు రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. రాజకీయాల్లోకి వస్తానంటూ చాలా నమ్మకంగా చెప్పి చివరి నిమిషంలో తాను రావడం లేదు అంటూ చెప్పినందుకు క్షమించాలని అభిమానులను కోరే అవకాశం ఉంది. అభిమానుల ఆశలపై నీళ్లు జల్లినందుకు సారి చెప్పడంతో పాటు ముందు ముందు మరిన్ని సినిమాలు చేయడంతో పాటు సేవా కార్యక్రమాలను నిర్వహించేందుకు ప్రణాళికలు సిద్దం చేస్తున్నట్లుగా ప్రకటించి అభిమానులను కాస్త ఉత్సాహ పర్చే అవకాశాలు ఉన్నాయంటున్నారు. ఇక రజినీకాంత్ నటించిన అన్నాత్తే షూటింగ్ పూర్తి అయ్యింది. దీపావళికి విడుదల కాబోతున్నట్లుగా అధికారికంగా ప్రకటించారు. తదుపరి సినిమాను తన కూతురు దర్శకత్వంలో రజినీకాంత్ చేస్తాడని వార్తలు వస్తున్నాయి. త్వరలో క్లారిటీ వస్తుందేమో చూడాలి.

## అఖిల్ తో వైల్డ్ రైడ్ కి రెడీ అవ్వండి !




సైరా లాంటి భారీ సినిమా చేసిన దర్శకుడు సురేందర్ రెడ్డి ప్రస్తుతం 'ఏజెంట్' అంటూ అక్కినేని అఖిల్ తో సినిమా చేస్తోన్న సంగతి తెలిసిందే. అయితే తాజాగా ఈ స్టైలిష్ స్పై థ్రిల్లర్ నుండి ఒక వైల్డ్ పోస్టర్ వచ్చింది. పోస్టర్ లో అఖిల్ నరాలు కూడా బలంగా ఎలివేట్ అయ్యేలా కండలు తిరిగి వెనుక వైపు ఉండి మరీ వైల్డ్ గా భారీ రైడ్ కి సిద్ధం అయినట్లు కనిపిస్తోంది. ప్రస్తుతానికి ఈ పోస్టర్ బాగా వైరల్ అవుతుంది. ఈ సినిమా నుండి వస్తోన్న పోస్టర్స్ తో ఈ సినిమాకి మంచి హైప్ ను క్రియేట్ అవుతుంది. ఇక ఈ చిత్రంలో అఖిల్ రెండు వేరియేషన్స్ ఎలివేట్ అయ్యేలా రెండు లుక్స్ లో సాలిడ్ పర్సనాలిటీలో కనిపించనుండగా థమన్ సంగీతం అందిస్తున్నాడు. అలాగే ఈ చిత్రాన్ని ఏకే ఎంటర్టైన్మెంట్స్ వారు నిర్మాణం వహిస్తున్నారు. ఈ ఏడాది డిసెంబర్ 24 కి ఈ చిత్రాన్ని విడుదల చెయ్యాలని మేకర్స్ ఫిక్స్ అయ్యిన సంగతి తెలిసిందే.




Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989